# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంఖాల దాసు

తెలంగాణ సోమవారం, 17 - ఫిబ్రవరి - 2025 సంపుటి : 16 సంచిక : 196 పేజీలు 08 వెల : 6/-




## అప్పులతో మేం ప్రజల కష్టాలు తీర్చాం

### కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు కెటిఆర్ బహిరంగ లేఖ

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి 14 మంది ప్రధానులు 65 ఏళ్లలో 56 లక్షల కోట్లు అప్పు చేస్తే.. 2014 నుంచి 2024 వరకు కేవలం పదేళ్లలోనే రూ.125 లక్షల కోట్ల అప్పు చేసిన బిజెపి ప్రభుత్వానికి అప్పులపై మాట్లాడే నైతిక హక్కే లేదని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తెలంగాణను బలవంతంగా ఆంధ్రలో కలిపిన నాడు కూడా తెలంగాణ మిగులు బడ్జెట్ రాష్ట్రమేనని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆదివారం -కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు కెటిఆర్ బహిరంగ లేఖ రాశారు. 2014లో తెలంగాణ ఏర్పడిన సమయంలోనూ రాష్ట్రానికి దాదాపు 70 వేల కోట్ల వరకు అప్పు ఉన్న విషయాన్ని గుర్తుపెట్టుకోవాలన్నారు. అలాగే బిఆర్ఎస్ పదేళ్ల పాలన తరువాత కూడా తెలంగాణను మిగులు బడ్జెట్ రాష్ట్రంగానే కాంగ్రెస్‌కు అప్పజెప్పామని కెటిఆర్ తేల్చిచెప్పారు. అసలు అప్పులను, మిగులు బడ్జెట్‌తో ముడిపెట్టడం సమంజసం కాదని పేర్కొన్నారు. గత పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అప్పుగా తెచ్చిన ప్రతి పైసాను పెట్టుబడిగా మార్చి తెలంగాణ నేలపై విప్లవాత్మకమైన మార్పు తీసుకువచ్చిన విషయాన్ని యావత్ దేశం చూసిందని గుర్తు చేశారు. సమైక్యరాష్ట్రంలో తీవ్ర విధ్వంసానికి గురైన తెలంగాణ ముఖచిత్రాన్ని, తెలంగాణ ప్రజల బతుకు చిత్రాన్ని సమూలంగా మార్చి దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దిన తీరు అందరినీ ఆశ్చర్యానికి గురిచేసిందని తెలిపారు. అప్పులున్నంత మాత్రాన ఒక రాష్ట్రం వెనకబడినట్టుగా చిత్రీకరించే ప్రయత్నం సరైంది కాదని స్పష్టం

మిగతా 7లో..

## ఏసీ గదుల్లోంచి బయటకు రండి

### యువ ఐఏఎస్‌లకు సీఎం రేవంత్‌రెడ్డి చురకలు

- ప్రజలకు చేరువకావాలని దిశానిర్దేశం
- 'లైఫ్ ఆఫ్ ఏ కర్మయోగి' పుస్తకావిష్కరణ



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కొందరు యువ ఐఏఎస్‌లు ఏసీ గదుల్లోంచి బయటకు వచ్చేందుకు కూడా ఇష్టపడట్లేదు. తమవద్దకు వచ్చిన ఫైళ్లను ఏ కొర్రీపెట్టి నిలుపుదల చేయాలా అని ఆలోచిస్తున్నారే తప్ప, ప్రజాసంక్షేమం కోసం ఏం చేద్దాం అనే ఆలోచనలు తగ్గిపోతున్నాయి. కొందరు యువ ఐపీఎస్ అధికారులు శిక్షణ సమయంలోనే యూనిఫామ్ వేసుకొని, సివిల్ తగాదాల్లో తలదూర్చి, సెటిల్‌మెంట్లు చేస్తున్నారని ఆక్షేపించారు. ముఖ్యమంత్రి మొదలు ఇతర ప్రజాప్రతినిధులకు విధుల్లో దిశానిర్దేశం చేసేలా ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల పనితీరు ఉండాలి. రాజకీయ ప్రాపకం కోసం నేతలు ఏం చెప్తే, దానికి తలాడించే పరిస్థితుల్లో మార్పు రావాలి. రిటైర్డ్ అయిన సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ఆ దిశగా కొత్తగా వచ్చేవారికి దిశానిర్దేశం చేయాలి. దానికోసం ప్రభుత్వ ఆధ్వర్యంలోనే సెమినార్లు, చర్చాగోష్టులు నిర్వహించాలి" అని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి చెప్పారు. ఐఏఎస్ రిటైర్డ్ సీనియర్ అధికారి ఎమ్ గోపాలకృష్ణనాయుడు తన 60 ఏండ్ల అనుభవాలను అక్షరబద్ధం చేస్తూ 'లైఫ్ ఆఫ్ ఏ కర్మయోగి' పేరుతో పుస్తకాన్ని రచించారు. హైదరాబాద్ బేగంపేటలోని ఐఏఎస్ ఆఫీసర్స్ ఇనిస్టిట్యూట్‌లో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి ఈ పుస్తకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. సివిల్ సర్వెంట్స్ అందరికీ ఈ పుస్తకం ఒక దిక్సూచిగా ఉంటుందని అన్నారు. ఆనాటి తొలి ప్రధాని నెహ్రూ నుంచి ఈనాటి వరకు దేశంలో వేగంగా జరిగిన మార్పులకు గోపాలకృష్ణ నాయుడు ప్రత్యక్ష సాక్షి అని చెప్పారు. ఐఏఎస్‌లు అనగానే ఎస్ఆర్ శంకరన్, టీఎన్ శేషన్, మన్మోహన్‌సింగ్ వంటి నిబద్ధత కలిగిన ఉద్ధండులు గుర్తొస్తారని అన్నారు. వారు తమకు అప్పగించిన బాధ్యతల్ని సక్రమంగా నిర్వర్తించి, ప్రజల హృదయాల్లో స్థానాన్ని పదిలం చేసుకున్నారని కొనియాడారు. అలాంటివారి అనుభవాల నుంచి నేటి సివిల్ సర్వెంట్స్ ఎంతో నేర్చుకోవాల్సి ఉందన్నారు. గతంలో రాజకీయ నాయకులు అంశాలను ప్రస్తావిస్తే దానిలోని లోతుపాతులు, లాభనష్టాలను ఐఏఎస్‌లు వివరించేవారనీ, కానీ ఈ రోజుల్లో ఎందుకో అది తగ్గిపోయిందని ఆవేదన

మిగతా 7లో..



## స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి

### యువజన నేతలు సైనికుల్లా పనిచేయాలి: మహేశ్‌గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని, యువజన కాంగ్రెస్ నాయకులు సైనికుల్లా పనిచేయాలని, సీఎం రేవంత్ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేషకుమార్‌గౌడ్ పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం గట్టుపల్లి గ్రామంలోని ఓ గార్డెన్‌లో ఆదివారం రాష్ట్ర యువజన కాంగ్రెస్ యువక్రాంతి పేరుతో నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను ఆయన జెండా ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్నివర్గాల ప్రయోజనాల కోసం సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడవక ముందే 50 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసినట్లు పేర్కొన్నారు. దేశంలో మోదీ శకం ముగిసిందని, ఇక భవిష్యత్ అంతా రాహుల్‌గాంధీదేనని పేర్కొన్నారు.

## షెడ్యూల్ వచ్చేసింది

### ఈడెన్‌గార్డెన్స్‌లో ఐపీఎల్ తొలి, ఫైనల్ మ్యాచ్

### క్వాలిఫయర్1, ఎలిమినేటర్‌కు హైదరాబాద్ ఆతిథ్యం

### ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 షెడ్యూల్ విడుదల

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) డిఫెండింగ్ చాంపియన్ కోల్‌కత నైట్‌రెడర్స్ సొంత మైదానం ఈడెన్‌గార్డెన్స్ 2025 సీజన్ తొలి, ఫైనల్ మ్యాచులకు ఆతిథ్యం ఇవ్వనుండగా, గత సీజన్ రన్నరప్ సన్‌రైజర్స్ హైదరాబాద్ సొంత మైదానం ఉప్పల్ స్టేడియం క్వాలిఫయర్ 1, ఎలిమినేటర్‌లకు వేదిక కానుంది. 2025 ఐపీఎల్ ఆరంభ మ్యాచ్ మార్చి 22న జరుగనుండగా, టైటిల్ పోరు మే 25న షెడ్యూల్ చేశారు. ఈ మేరకు ఐపీఎల్ షెడ్యూల్‌ను లీగ్ నిర్వాహకులు ఆదివారం విడుదల చేశారు. 2013, 2015లో ఐపీఎల్ ఫైనల్స్‌కు వేదికగా నిలిచిన కోల్‌కత ఈడెన్ గార్డెన్స్ సుమారు దశాబ్దం తర్వాత మళ్లీ ఐపీఎల్ అంతిమ సమరానికి వేదిక కానుంది.

మిగతా 7లో..

## కనిపించని సమాచార హక్కు చట్టం బోర్డులు



7లో..

## ముగ్గురు మంత్రులు రాజీనామా చేయాలి

### ఎమ్మెల్సీ కవిత



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఖమ్మంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన సంత్ సేవాలాల్ జయంతి వేడుకల్లో ఆ పార్టీ ఎమ్మెల్సీ కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సేవాలాల్ జయంతి వేడుకలు అధికారికంగా జరుగుతుండటం కేసీఆర్ చలవేనని చెప్పారు. గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ ఇచ్చిన ఘనత కేసీఆర్ దేనని అన్నారు. కేసీఆర్ రాకముందు పేద ఇంటి ఆడపిల్లకు పెళ్లి చేయాలంటే ఎంతో ఇబ్బంది పడేవారని కేసీఆర్ వచ్చిన తర్వాత కళ్యాణలక్ష్మి పథకంతో పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్లను సులభతరం చేశారని చెప్పారు. ఖమ్మంలో పేరు కే ముగ్గురు మంత్రులు ఉన్నారని అభివృద్ధిలో మాత్రం వీరు చేసిందేమీ లేదని కవిత విమర్శించారు. అభివృద్ధి చేయలేని ఈ ముగ్గురు మంత్రులు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చిల్లర రాజకీయాలు చేస్తోందని అన్నారు. ప్రజల అంచనాలకు మించి కేసీఆర్ ప్రభుత్వం పని చేసిందని చెప్పారు. టీడీపీ, బీజేపీ పొత్తులో ఉండటం వల్ల ఏపీకి అన్ని అనుమతులు వస్తున్నాయని కవిత అన్నారు. బనకచర్ల ప్రాజెక్ట్ కు అనుమతి వస్తే తెలంగాణకు చాలా నష్టమని చెప్పారు. కేంద్రం అనుమతి లేకుండానే ఏపీలో ప్రాజెక్టులు కడుతున్నారని అన్నారు. కళ్ల ముందే నీళ్లు వెళ్లిపోతున్నా సీఎం సొంత జిల్లాలో ఒక్క తట్ట మట్టి కూడా ఎత్తిపోయలేదని విమర్శించారు. పోలవం ఏడు మండలాల కోసం తాము ఎంతో పోరాటం చేశామని చెప్పారు.

## అర్థం చేసుకోవడంలో ప్రయాణికులు కన్ఫ్యూజన్

### ఒక ప్లాట్‌ఫారమ్ నుంచి మరో ప్లాట్‌ఫారమ్ పైకి ఒక్కసారిగా దూసుకెళ్లిన భక్తులు,

### తొక్కిసలాటకు దారితీసిన ఘటన

### విషాదానికి తోడైన మరో మూడురైళ్ల ఆలస్యం

### ప్లాట్‌ఫారమ్‌లపై కిక్కిరిసిన ఆయా రైళ్ల ప్రయాణికులు

### ఢిల్లీ విషాదంపై ప్రాథమిక విచారణ

### తొక్కిసలాట ఘటనలో 18కి చేరిన మృతుల సంఖ్య



న్యూఢిల్లీ: న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో 25 అడుగుల వెడల్పు గల ఫుట్ ఓవర్‌బ్రిడ్జిపైకి వెళ్లే 42 మెట్లు ఉన్న ఇరుకైన మెట్లమార్గం భీతావహ, సంక్షుభిత పరిస్థితికి దారి తీసింది. అక్కడ తొక్కిసలాట చోటు చేసుకుని 18 మంది మరణించగా, డజను మందికి పైగా గాయపడ్డారు. మెట్ల మార్గం, బ్రిడ్జి, ప్లాట్‌ఫారాలు 14, 15లపై చెల్లాచెదురుగా పడి ఉన్న స్లిప్పర్లు, చినిగిన బ్యాగులు, ప్రయాణికులు వదలివేసిన వస్తువులు శనివారం రాత్రి సంభవించిన ఆ దుర్ఘటనకు మౌ న సాక్షులుగా కనిపించాయి. శనివారం రాత్రి 9.55 గంటలకు తొక్కిసలాట చోటు చేసుకున్నది. ఆ సమయంలో వేలాది మంది ప్రయాణికులతో స్టేషన్ కిక్కిరిసిపోయి ఉంది. వారిలో అధిక సంఖ్యాకులు మహా కుంభమేళా యాత్రికులు. రైళ్ల ప్రయాణం గురించి తారుమారైన ప్రకటనలు గందరగోళానికి, భీతావహ స్థితికి దారి తీసినట్లు ప్రత్యక్ష సాక్షులు వెల్లడించారు. 'ప్రయాగ్‌రాజ్' పేరుతో మొదలయ్యే రెండు రైళ్ల గురించిన ప్రకటన వల్ల ఈ గందరగోళం ఏర్పడిందని ఢిల్లీ పోలీసులు తెలియజేశారు. 'ప్రయాగ్‌రాజ్ ఎక్స్‌ప్రెస్ అప్పటికే ప్లాట్‌ఫారమ్ 14పై ఉండగా, ప్రయాగ్‌రాజ్ స్పెషల్ రైలు ప్లాట్‌ఫారమ్ 16పైకి వస్తోందన్న ప్రకటన గందరగోళానికి దారి తీసింది. ప్లాట్‌ఫారమ్ 14పై గల తమ రైలును చేరుకోలేకపోయినవారు తమ రైలు ప్లాట్‌ఫారమ్ 16 పైకి వస్తోందని భావించడం

మిగతా 7లో..

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
17-02-2025


## డా.తుకారాంకి "స్వామి వివేకానంద ఇండియన్ ఐకాన్ అవార్డ్ - 2025" ప్రధానం



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
విశ్వ గురు వరల్డ్ రికార్డ్స్ సంస్థ,హైదరాబాద్ వారిచే నేడు టూరిజంప్లాజా,బేగంపేట్, హైదరాబాద్ లో ఇండో యూరప్ బిజినెస్ ,ఇండస్ట్రీ, వైస్ చైర్మన్ లక్ష్మీ కాంతం, ఐఏఎస్ చే ప్రభుత్వ డిగ్రీ,పీజి,కళాశాల బోధన్ విశ్రాంత ప్రధానాచార్యులు,బాన్స్వాడ వాస్తవ్యులు డా.యం. తుకారాం కొత్వాల్ కి విద్యారంగంలో వారు చేసిన 33 సంవత్సరాల సుదీర్ఘ అనుభవంతో ఎందరో విద్యార్థులను తీర్చి దిద్ది అనేక అవార్డులు అందుకొని, అనేక రచనలు చేసిన సేవలకు గుర్తింపుగా నేడు "స్వామి వివేకానంద ఇండియన్ ఐకాన్ జాతీయ అవార్డ్ - 2025" ను ప్రధానం చేసినారు. విశిష్ట అతిథులు గా డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్, హైదరాబాద్, స్పెషల్ ఆఫీసర్ డా. రవి తేజ, సాలార్ జంగ్ మ్యూజియం, మాజీ డైరెక్టర్ నాగేందర్ రెడ్డి, ఇండియన్ రైల్వేస్, డి.ఎస్.పి శ్రీనివాస్ , విశ్వ గురు వరల్డ్ రికార్డ్స్, ఫౌండర్ సీఈవో, నోస్ ఆర్టిస్ట్ డా. సత్యవోలు రాంబాబు హాజరైనారు.

# ఆదివాసి భవన నిర్మాణానికి కృషి

### చెన్నూరు ఎమ్మెల్యే
### డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**
మండలంలోని బొక్కలగుట్ట గ్రామపంచాయతీ పరిధిలో గాంధారి ఖిల్లా మైసమ్మ ఆలయం ప్రాంతంలో ఆదివాసి భవన నిర్మాణానికి కృషి చేస్తానని చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి హామీ ఇచ్చారు. ఆదివారం మండలంలోని బొక్కలగుట్ట లోని గాంధారి ఖిలా మైసమ్మ జాతరలో పాల్గొని,అమ్మ వారిని దర్శించుకుని,ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా జాతరకు విచ్చేసిన ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ కు ఆదివాసి సంఘాల నాయకులు, జాతర కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు.అనంతరం జీడికోట ప్రాంతంలో జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన దర్బార్ ను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,గాంధారి ఖిల్లా ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించ డం జరుగుతుందని, పర్యాటక ప్రాంతం ఏర్పాటుకు అటవీ అనుమతులు తప్పనిసరి అని, అను మతులు రాగానే ఈ ప్రాంతాన్ని పర్యటక ప్రాంతంగా తీర్చిదిద్దుతానని ఆయన స్పష్టం చేశారు. చుట్టూ ఎత్తైన కొండలు, ప్రకృతి రమణీయతను కట్టిపడేసేలా, పర్యాటకులను కనువిందు చేసే



గంధారి ఖిల్లా ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చి దిద్దుతానని, దీంతో ఈప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు.చెన్నూరు నియోజకవర్గంలో 100 కోట్ల రూపాయల వ్యయంతో పలు అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తానని స్పష్టం చేశారు.ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించేందుకు యుద్ధ ప్రాతిపదికన పనులు జరుగుతు న్నాయన్నారు. కాగా గాంధారి ఖిల్లా మైసమ్మ జాతరలో పాల్గొనేందుకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలతో పాటు ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్ గడ్,మహారాష్ట్రలకు చెందిన ఆదివాసీలు అధిక సంఖ్యలో హాజరై,అమ్మవారిని దర్శించుకుని, మొక్కులు సమర్పించారు. జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన దర్బారులో ఆదివాసీలు తమ సమస్యలు పరిష్క



రించాలని అధికారులకు అర్జీలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఆర్డీవో శ్రీనివాసరావు, ఆదివాసీ నాయక్ కోడ్ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు పెద్ది భార్గవ్, ప్రధాన కార్యదర్శి బైరినేని లక్ష్మణ్, గౌరవ ఆధ్యక్షులు లౌడం రాజ్ కుమార్, ఆలయ కమిటీ చైర్మన్ రోడ్డ రమేష్, హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంజి రాజన్న, ఉద్యోగ సంఘాల రాష్ట్ర అధ్యక్షులు పూర్ణ దయానంద్,ఆదివాసి నాయక్ పోడ్ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పసుల బుచ్చయ్య, క్యాతనపల్లి మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ జంగం కళ, మాజి వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి, మాజి కౌన్సిలర్ పారుపల్లి తిరుపతి,ఆదివాసి నాయక్ పోడ్ సేవా సంఘం పాల్గొన్నారు.

## విజయవంతమైన కంటి వైద్య శిబిరం



**టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని**
మండల పరిధిలోని నాగులవంచ గ్రామ పంచాయతీ ఆవరణలో డాక్టర్ అడపా జయశ్రీ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం విజయవంతమైంది .ఈ శిబిరానికి పెద్ద ఎత్తున ప్రజలు వచ్చినారు.కంటి పరీక్షలు నిర్వహించినారు. ఆపరేషన్ అవసరం ఉన్నవారిని ఖమ్మంలో ఉన్న వారి ఆసుపత్రికి రమ్మన్నారు. కార్యక్రమానికి కావలసిన ఏర్పాట్లు గ్రామపంచాయతీ సెక్రెటరీ బి చిరంజీవి ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది ఏర్పాటు చేసినారు.

## విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### మొహరిల్ శ్రీనివాస్ రావు

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
బాన్సువాడలో గల సాయి కీర్తి జూనియర్ కళాశాలలో టీజీ సెట్ మోడల్ టెస్ట్ ను ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా సామాజిక సేవకుడు ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ మొహరిల్ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ మోడల్ టెస్ట్ రాసిన విద్యార్థులు ఇంటి వద్ద కూడా సమయాన్ని సద్వినియోగం చేసుకుని బాగా చదువుకోవాలని,విద్యార్థులు మరియు తల్లి దండ్రులు టీవీ ఫోన్ లకు దూరంగా ఉండాలని, పిల్లలు చదువుకోవడానికి అనుకూలమైన వాతావరణం కల్పించాలని, ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం అనేక గురుకులాలు ఏర్పాటుచేశాయని,పేద పిల్లల కోసం 5 వ తరగతి నుండి డిగ్రీ వరకు బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ వర్గాల కోసం అనేక పాఠశాలలు, కళా శాలలు ఏర్పాటుచేసిందని వాటిని వినియోగించుకోవాలని అన్నారు.ఏఎస్ఆర్ ఫౌండేషన్ ద్వారా అయ్యాల సంతోష్ సభ్యులు అందిస్తున్న సేవ కార్యక్రమాలు ఎంతో అభినందనీయమని అన్నారు. అనంతరం మోడల్ టెస్ట్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థపాకులు అయ్యాల సంతోష్,ఫౌండేషన్ సభ్యులు కల్లూరి రాజారాం,రోటే సాయిలు,పర్వయ్య,నాగరాజు,మన్నే సాయిలు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు



**టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ**
చంద్రుగొండ మండలంలోని గానుగపాడు వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి జూలూరుపాడు మండలంలోని పడమట నరసాపురం గ్రామానికి చెందిన కట్రం నరసింహారావు, ఎనుగంటి మురళి ఇద్దరు ద్విచక్ర వాహనంపై చంద్రుగొండలో ఒక శుభకార్యంలో పాల్గొని తిరిగి వెళుతున్న క్రమంలో మార్గ మధ్యంలో గానుగపాడు వద్ద ద్విచక్ర వాహన ఆదుపుతప్పి పడిపోయింది.ఈ ప్రమాదంలో మురళీకి గాయాలయ్యాయి క్షతగాత్రుని చికిత్స నిమిత్తం ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.

## బాన్సువాడ చర్చ్ ఆవరణలో ముందస్తుగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
ప్రియతమా నాయకుడు మన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పుట్టినరోజు సందర్భంగా బాన్సువాడ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ అద్వర్యంలో ఆదివారం అడ్వాన్స్గా బాన్సువాడ లోని చర్చి లో కేసీఆర్ పుట్టినరోజు శుభకాంక్షలు తెలుపుతూ చర్చ్ లో కేక్ కటింగ్ చేయడంథో పాటు అక్కడ చర్చిలో జోగినపల్లి సంతోష్ అదేశం మెరాకు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ వృషర్షణ లో బాగాంగా మొక్కలు నాటడం జరిగింది, ఈ కార్యక్రమములో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సాయిబాబా, రమేష్ యాదవ్, సంజయ్,పాల్గోనడం జరిగింది.

## నూతన వస్త్రధారణ శుభకార్యంలో పాల్గొన్న బాన్సువాడ డివిజన్ అంబేద్కర్ సంఘం నాయకులు



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
బాన్స్వాడ పట్టణంలో వీక్లీ మార్కెట్ ఫంక్షన్ హాల్లో జరిగిన గైని భాస్కర్ -సంగీత ల కుమారుడు, కూతురు ల నూతన వస్త్రాధారణ శుభకార్యంలో ఆదివారం పాల్గొని ఆ చిన్నారులకు శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఫోటోను అందజేసిన డివిజన్ అంబేద్కర్ సంగం నాయకులు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బంగారు మైసయ్య, బాన్సువాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నే ర్రే నర్సింలు, కామారెడ్డి జిల్లా అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు గైని రవి, బాన్సువాడ డివిజన్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు దేశాయిపేట బిచ్కుంద ప్రశాంత్ కుమార్, బాన్సువాడ డివిజన్ అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు మన్నె చిన్న సాయిలు, బాన్సువాడ మండలం అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు మాదరి శివయ్య, అంబేద్కర్ సంగం నాయకులు రాజాపూర్, రాజు, గంగారాం ,తదితరులు పాల్గొన్నారు.

## దైవం ముందు దూరం ఎంత..?

### పుణ్యస్నానాలు ఆచరించిన సిద్దాపూర్ గ్రామ ప్రజలు..



**టైమ్స్ అఫ్ వార్త -గాంధారి**
ప్రముఖ పుణ్య క్షేత్రమైన ప్రయోగ్ రాజ్ లోనీ త్రివేణి సంగమంలో 144 సం: లకు ఒక్కసారి వచ్చే అత్యంత విశిష్టత గల పుణ్యస్నానాలకు నిజామాబాద్ జిల్లా వర్ని మండలం సిద్దపూర్ గ్రామంలోని లబాన అధ్యక్షుడు బామాన్ సూరత రాం వారి ఉమ్మడి కుటుంబ సభ్యులు దాదాపు 100 మంది కి పైగా తమ గ్రామం నుండి 1200 km ప్రయాణించి త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించి తమ దైవత్వాన్ని చాటుకున్నారు. ముఖ్యంగా విరంత లంబాడీలు కావడంతో అక్కడి ప్రజలు విరి వేషాలంకరణ చూసి మురిసిపోయారు. విరంతా మన పూర్వ జిల్లా వాసులు కావడం మనకు గర్వకారణం..

## నాగులంచలో పని చేయని సీసీ కెమెరాలు



**టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని**
నాగులవంచలో నాలుగు లక్షల హెచ్చించి పెట్టిన 18 సీసీ కెమెరాలు పనిచేయడం లేదు. దింతో దొంగలు రెచ్చిపోతున్నారు. ఎలాంటి ఉపయోగం లేకుండా పోయిన సీసీ కెమెరాలను పనిచేసేలా చేసి దొంగల ఆటలు కటించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## మాకు రోడ్లు వేయండి..

### ఎస్సీ కాలనీ వాసుల ఆందోళన.

**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**
మండల పరిధిలోని తిమ్మినేనిపాలెం ఎస్సీ కాలనీలో రోడ్ లేక అక్కడ ఉన్న ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలంలో వారి బాధలు వర్ణాతీతం. ఉన్న రోడ్లు గుంటలు పడటం వలన వాహనదారులు కూడా చాలా ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి ప్రభుత్వం మరియు అధికారులు మా బాధలు తెలుసుకొని మాకు సిమెంటు రోడ్లు వేయగలరని కాలనీ వాసులు కోరుతున్నారు.వారి కోరిక నెరవేరుతుందో లేదో కొంతకాలం వేచి చూడాల్సిందే.

## నూతన ఫర్నిచర్ షోరూంను ప్రారంభించిన

### రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
బాన్సువాడ పట్టణంలోని కోయగుట్ట చౌరస్తా లో నూతనంగా ఏర్పాటు చేసిన సర్దార్ ఫర్నిచర్ మరియు ఎలక్ట్రానిక్ షోరూం ను ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి.ఈకార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాల్ రాజ్, నాయకులు ఖాలేఖ్, ఎజాస్, అలిమొద్దీన్ బాబా, యండి. దావూద్, హకీమ్, తదితరులు, పాల్గొన్నారు.

## పట్టుదలతో చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి

### జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి నరసింహస్వామి

**టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
బీసీ సంక్షేమ శాఖ, ఎస్సీ సంక్షేమ శాఖ పదవ తరగతి విద్యార్థులకు ప్రేరణ మరియు శిక్షణ తరగతులను మహబూబాబాద్ సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ ఆడిటోరియంలో ఆదివారం ప్రారంభం అయింది. ఈ సందర్భంగా నరసింహస్వామి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అన్ని వసతి గృహాలలో అత్యాధునిక వసతులు, సౌకర్యాలతో కూడిన విద్యను అందించడం జరుగుతుందని ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు, చదువుకున్న విద్యాసంస్థకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచిచారు. జిల్లా విద్యాశాఖ అధికారి సబ్జెక్టు ఎక్స్పర్ట్స్ లో సబ్జెక్టు వారీగా అరేంజ్ చేయడం జరిగినది, ఇందులో భాగంగా సోషల్ సన్స్ కు ఓం ప్రకాష్ టిచర్ , మ్యాస్ కొరకు సదయ్య టిచర్ ,సోషల్ కొరకు వార్త అశోక్ టిచర్ ,అలాగే హిందీ కొరకు శ్రీధర్ టిచర్ ,ఇంగ్లీష్ కొరకు సత్యనారాయణ టీచర్, బయోసైన్స్ కొరకు రామ్మోహన్ గారిని తెలుగు కొరకు సురేష్, టిచర్ ను అరేంజ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమము పై పైన



తెలిపిన సబ్జెక్ట్ ఎక్స్పర్ట్స్ తో విజయవంతముగా పూర్తి చేయడమైనది. ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ అధికారులు యాలాద్రి, వీరన్న, ఎల్ల స్వామి, శ్రీలత, రజిని, ధనలక్ష్మి, వెంకన్న, హిమబిందు, పూర్ణచందర్, 10వ తరగతి బాల బాలికలు అటెండ్ కావడం జరిగినది.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
17-02-2025
3

# ఎమ్మెల్సీగా కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి విజయం తథ్యం





టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ఘన విజయం సాధిస్తారని చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. పట్టణంలోని మార్కెట్ లో గల టిజిఆర్టీసీ బస్టాండ్ లో కాంగ్రెస్ పార్టీ నాయకుడు మంద తిరుమల్ రెడ్డి ఏర్పాటు చేసిన నూతన ఎమ్మెన్నార్ క్యాంటీన్ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, క్యాంటీన్ ను ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులే ఆయనను గెలిపిస్తాయన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని, పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి సర్కారం ముందుకు సాగుతుందని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సంబంధించి త్వరలోనే సమావేశం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పట్టణ వ్యాపారస్తులు, ప్రజలు పాల్గొన్నారు.



# ఫిబ్రవరి 21న పట్టభద్రుల ఆత్మీయ సమావేశం

**చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



చెన్నూర్ నియోజకవర్గంలోని పట్టభద్రులతో ఫిబ్రవరి 21న ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరుగుతుందని చెన్నూర్ ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. ఆదివారం పట్టణంలోని పలు ప్రైవేట్ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉమ్మడి మెదక్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న వై నరేందర్ రెడ్డి గెలుపు ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఫిబ్రవరి 21న నిర్వహించనున్న పట్టభద్రుల సమావేశంలో ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి హాజరు అవుతున్నారని, పట్టభద్రులు అధిక సంఖ్యలో హాజరై, విజయవంతం చేయాలని కోరారు. అదేవిధంగా ఫిబ్రవరి 27న జరగనున్న ఎన్నికల్లో నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి, గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల ఎదుట తల్లిదండ్రుల ధర్నా



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలంలోని బొర్లం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల వద్ద విద్యార్థుల తల్లిదండ్రులు ఆదివారం ఆందోళనకు దిగారు. మూడు రోజుల క్రితం విద్యార్థిని కిడ్నాప్ కలకలం సృష్టించడంతో విద్యార్థులకు రక్షణ లేకుండా పోతుందని వాపోయారు. కొంతమంది తల్లిదండ్రులు తమ పిల్లల్ని ఇంటికి తీసుకెళ్తామని సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. రక్షణ లేని చోట తమ పిల్లలను ఉంచబోమన్నారు. సిబ్బంది తల్లిదండ్రులను సముదాయించే ప్రయత్నం చేశారు. ఈ విషయమై ప్రిన్సిపల్ రమాదేవిని సంప్రదించగా విద్యార్థులు ఎవరిని తల్లిదండ్రులు తీసుకెళ్లలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు, పాల్గొన్నారు.

## బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం కొత్తంగల్ మండలం పోతంగల్ గ్రామంలో బిజెపి కార్యకర్త గుండ్ల గంగారాం కుమారుడు గుండ్ల సాయిరాం రెండు రోజుల క్రితం కాలం చేయడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న బాన్సువాడ నియోజకవర్గం బిజెపి నాయకులు ఎన్ఆర్ఐ కోనేరు శశాంక్ ఆదివారం వారి కుటుంబానికి పోతంగల్ బిజెపి మండల అధ్యక్షులు ప్రకాష్ పటేల్ ఆధ్వర్యంలో 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో పోతంగల్ మండల బిజెపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు ,అభిమానులు, తదితరులు, పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల్లో భాగంగా బీజేపీ రాష్ట్ర నాయకులు ప్రచారం..



టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

ఎల్లారెడ్డి నియోజకవర్గం గాంధారి మండల కేంద్రంలో నిజామాబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ మెదక్ ఉమ్మడి జిల్లాల పట్టబద్రుల ఎన్నికల్లో బాగంగ గాంధారి మండల కేంద్రంలో నియోజకవర్గం ఇంచార్జ్ హేమా రెడ్డి గారితో పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు డాఎ౹శ్రీ పైడి ఎల్లారెడ్డి గారు పాల్గొనడం జరిగింది. ఈ సంధర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజి రెడ్డి గారిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు మాజీ జెడ్పిటిసి హరలే తానాజీరావు మండల అధ్యక్షులు మధుసూదన్ రావు గారు, బిజెవైఎం జనరల్ సెక్రెటరీ ప్రభాకర్ రావు గారు మరియు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# వైభవంగా ఖండేరాయ మహాదేవుని ఉత్సవాలు..

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

సదాశివనగర్ మండలం ఉత్తునూర్ గ్రామంలోని శ్రీ ఖండేరాయ మహాదేవుని 22 వ వార్షికో త్సవ ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయాన్ని రంగురంగుల పూలతో అందంగా అలంకరించారు. పురోహితులు వేద మంత్రలతో మండల పూజ, ముఖ్యదేవతా పూజ, హవనము పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారికి పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. మూల విరాట్ కు సహస్ర ఘటాభిషేకం నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన వీదు లగుండా కలశాలు ఊరేగింపుగా తీసుకోవచ్చి స్వామివారికి జలాభిషేకం చేశారు. అనంతరం బోనాల తీశారు. రాత్రి ఒగ్గు కథ కార్యక్రమా నికి వివిధ గ్రామాల నుండి ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





## పల్లెలో సైతం పట్టాభద్రుల ఎన్నికల ప్రచారం



టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండలం ముంబాజీపేట తాండ, భవానీపేట్, కొండాపూర్ తదితర పల్లెలో భారతీయ జనతా గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్ నాయక్ ఆధ్వర్యంలో యువకులు 27న జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా బిజెపి బలపరిచిన అంజిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయగలరని పట్టభద్రుల ఓటర్లను అభ్యర్థించారు.

## పెద్ద మల్లారెడ్డిలో శ్రీవన దుర్గ (ఎద్దమ్మ) షష్టమ వార్షికోత్సవము ప్రారంభం



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

బిక్కనూర్ మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో శ్రీ వనదుర్గ పెద్దమ్మ షష్టమ వార్షికోత్సవము ఆదివారం రోజున16 తేదీన ఉదయం 9 గంటలకు పెద్దమ్మ పెద్ద రాజుల ఉత్సవ విగ్రహాల ఊరేగింపు, గ్రామ దేవతల (పోచమ్మల) పండగ బోనాలు తీయుట జరుపుకున్నారు. 17 తేదీన ఉదయం 11 గంటలకు 30 నిమిషాలకు శ్రీ శ్రీశ్రీ పెద్దమ్మ పెద్దరాజుల కల్యాణోత్సవము జరుగుతుంది. తదుపరి ఒడి బియ్యం పోయటం కార్యక్రమం,మధ్యాహ్నం 1గంటకుఅన్నదాన కార్యక్రమం సాయంత్రం ఐదు గంటల వరకు అమ్మవారికి బోనాలు తీయుట జరుపుకుంటారు. 16 తేదీ ఆదివారం నుండి 18 తేదీన మంగళవారం వరకు మూడు రోజులపాటు ప్రతిరోజు రాత్రి 8 గంటల నుండి కళాబృందం వారిచే ఒగ్గు కథ చెప్పడం జరుగుతుంది. ఈ కార్యక్రమాన్ని గ్రామస్తులు ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని శ్రీ శ్రీశ్రీ వనదుర్గ (పెద్దమ్మ)దేవాలయ కమిటీ ముదిరాజు సంఘం పెద్దమ్మ గుడిసభ్యులు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంఘ సభ్యులు తెలిపారు.

## ఆర్ఎంపి, పిఎంపిల మహాసభను విజయవంతం చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



ఆర్ఎంపి, పిఎంపి ల సమస్యల పరిష్కారానికి, హక్కుల సాధనకు ఫిబ్రవరి 10న హైదరాబాద్ లో నిర్వహించు ఆర్ఎంపి, పిఎంపి ల మహాసభను విజయవంతం చేయాలని ఆర్ఎంపి, పిఎంపీ ల అసోసియేషన్ పట్టణ అధ్యక్షుడు కట్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని ఆర్ఎంపి, పిఎంపీ ల భవన్లో మహాసభ వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ వైద్యులకు గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆర్ఎంపీ లు, పీఎంపీ లు ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా సేవలందిస్తున్నారని, ప్రభుత్వం వారిని గుర్తించాలని కోరారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాల్లో 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ, తక్కువ ధరలకే వైద్యం అందిస్తున్నారన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఆర్ఎంపీ లకు, పీఎంపీ లకు గుర్తింపు ఇవ్వాలని, వారి సమస్యలు పరిష్కరించా లన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు గాదాసు శంకరయ్య,రంగు రవీందర్, గాజుల శంకర్, గోని గోవర్ధన్, మంద తిరుమల్ రెడ్డి, చింతల పోశం, లక్ష్మణ్, గోనే సత్యం లు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించే సత్తా ఉన్న వారినే ఎమ్మెల్సీగా గెలిపించండి

**ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి తిరుమల రెడ్డి ఇన్నారెడ్డి**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించే సత్తా ఉన్న అభ్యర్థిని ఎమ్మెల్సీగా ఎన్నుకోవాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి తిరుమలరెడ్డి ఇన్నారెడ్డి కోరారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఆశలతో కలలతో ఉద్యోగ ఉపాధ్యాయులుగా భవితను ప్రారంభించిన ఉపాధ్యాయులకు పిఎఫ్ ఆర్ డి ఏ అనే నూతన చట్టం ద్వారా పెన్షన్ విధానం అంధకారమయం చేసి ఆశలను ఆవిరి చేసిందని, ఇందుకోసం ఒక్కరైతే ఒంటరే.. ఒక్కటైతే ఉప్పెనే అనే నినాదంతో సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయుల భద్రత భరోసాని తన బాధ్యతగా మొదలెట్టిన ఈ సిపిఎస్ వ్యతిరేక మహోద్యమ ప్రయాణం అంచెలంచెలుగా ఎదిగి ఐదు రాష్ట్రాలలో పాత పెన్షన్ పునరుద్ధరణకు నాంది పలికిందని అన్నారు. అదేవిధంగా తెలంగాణలో కూడా తాను ఎమ్మెల్సీగా భరిలో ఉన్నానని, తనను గెలిపిస్తే తప్పకుండా సిపిఎస్ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరణకు పాటుపడతానని, ఉపాధ్యాయ, ఉద్యోగులకు హామీ ఇచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ నియోజకవర్గాలలో తనను ఓటు ద్వారా గెలిపించుకుని సిపిఎస్ మహమ్మారిని అంతం చేసే మరో అడుగు దూరంలో ఉన్నామని, ప్రతి ఒక్కరూ నూటను తమ బాధ్యతగా భావించి తనను గెలిపించాలని కోరుతూ తప్పకుండా నిరుద్యోగ, ఉద్యోగుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని తెలిపారు.



since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
17-02-2025


# ఈడబ్ల్యుసి రిజర్వేషన్లు రద్దు అయ్యేంతవరకు పోరాటాలు..

**బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు సంగం సూర్యరావు**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



ఈడబ్ల్యుసి రిజర్వేషన్లు రద్దు అయ్యేంతవరకు పోరాటాలు నిర్వహిస్తామని బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు సంగం సూర్యరావు తెలిపారు. జిల్లాలోని నస్పూర్ గల ప్రెస్ క్లబ్ లో ఆదివారం బీసీ సమాజ్ ఆధ్వర్యంలో బీసీ బాంధవుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు సంగం సూర్యరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బిజెపి ప్రభుత్వం అగ్రవర్ణాలకు ఈ డబ్ల్యూఎస్ పేరిట 10 శాతం రిజర్వేషన్లు కల్పించి, బీసీ సమాజానికి అన్యాయం చేసిందని ఆరోపించారు. ఇదే తరహాలో కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ఈబీసీ పేరిట 10 శాతం ముస్లింలను బీసీలలో చేర్చిందని, దీనివల్ల బీసీలకు రాజకీయంగా చట్టసభల్లో ప్రాతినిధ్యం తగ్గే అవకాశం ఉందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీలుగా, జడ్పిటిసిలుగా, సర్పంచులుగా వార్డు మెంబర్లుగా బిసి ల ప్రాతినిధ్యం గణనీయంగా తగ్గుతుందని, ఈ విధంగా బీసీ సమాజం నష్టపోయే అవకాశం ఉందన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. బీసీ కుల గణన సర్వే తప్పులతడక అని, బిసి జనాభాను తక్కువ చేయడం జరిగిందన్నారు. కుల గణన శాస్త్రీయంగా జరగలేదని జగమెరిగిన సత్యంమని, అందుకే శాస్త్రీయంగా నిజాయితీగా రీ సర్వే చేసి, స్పష్టమైన బీసీ జనాభా లెక్క తేల్చిన తర్వాతనే స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల గురించి మాట్లాడుకోవడం సమంజసంగా ఉంటుందని తెలిపారు. బిజెపి అగ్రవర్ణాలకు 10 శాతం రిజర్వేషన్ కల్పించి, బీసీలకు అన్యాయం చేస్తే, కాంగ్రెస్10 శాతం ముస్లిం జనాభాను బీసీ జనాభాలో కలపడం వల్ల రాజకీయంగా స్థానిక సంస్థలలో, చట్టసభలలో బీసీల ప్రాతినిధ్యం తగ్గే విధంగా అన్యాయం చేసిందన్నారు. ఈ రెండు పార్టీలు సైతం బీసీ సమాజానికి అన్యాయం చేస్తున్నాయని, బీసీ సమాజం ఈ రెండు పార్టీలను నమ్మి మోసపోవద్దని సూచించారు. ఉద్యమాలతోనే రాజ్యాంగబద్ధంగా బీసీలు హక్కుల కోసం పోరాటం చేసి, హక్కులు సాధించే దిశగా కొనసాగాలని పిలుపునిచ్చారు. అగ్రవర్ణాల 10 శాతం ఓట్ల కోసం బిజెపి వారికి రిజర్వేషన్ కల్పించిందని, అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ముస్లింల 10 శాతం ఓట్ల కోసం బీసీ జనాభాలో మిళితం చేసిందని, ఇది జగమెరిగిన సత్యమన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్, డాక్టర్ రఘునందన్, కరుణ శ్రీధర్, తులా మధు, బెల్లం కొండ మురళి, రంగు రాజెశం, గాండ్ల తెలికుల జిల్లా అధ్యక్షులు గాండ్ల హరిప్రసాద్, సంపత్ యాదవ్, బీసీ సమాజ్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు భూపల్లి చంద్రశేఖర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అన్నారం కనకయ్య, బీసీ సమాజ్ స్టేట్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు మల్లికార్జున్ పొట్టేల మల్లేష్, కర్ణ కంటి రవీందర్, ఆకుతోట పద్మావతి, రోడ్డ స్వర్ణలత, చెన్నూరు ఉమాదేవి లు పాల్గొన్నారు.

# నిరుద్యోగ, ఉద్యోగ సమస్యలపై ప్రశ్నించే గొంతుకులను శాసన మండలికి పంపించండి

**ఉద్యోగ హక్కుల నేత, అశోక్ అకాడమీ డైరెక్టర్ అశోక్ కుమార్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




విద్యా సమస్యలు, నిరుద్యోగ సమస్యలు తెలిసిన వ్యక్తి, విద్యావేత్త, సామాజిక ఉద్యమకారుడు, తన 19 సంవత్సరాల ఉద్యోగానికి రాజీనామా చేసి సమస్యల పరిష్కారానికి ముందుకు వచ్చిన ప్రసన్న హరికృష్ణను గెలిపించి శాసనమండలికి పంపాలని నిరుద్యోగ హక్కుల నేత, అశోక అకాడమీ డైరెక్టర్ అశోక్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ నిరుద్యోగులు ఉద్యోగులు పట్టబద్రులు బిఎస్పి బలపరిచిన అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకు 3వ నెంబర్ పై మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని ఆయన కోరారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన నిరుద్యోగ సమస్యలు ఎట్లా ఉన్నాయో అట్లనే ఉన్నాయి. గత టీఆర్ఎస్ ప్రభుత్వము, ప్రస్తుత ప్రభుత్వము నిరుద్యోగులకు తీవ్రమైన అన్యాయ చేస్తున్నాయన్నారు. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పేసి కేవలం 12000 ఉద్యోగాలే ఇప్పటివరకు నింపడం జరిగిందని అసహనం వ్యక్తం చేశారు. అలాగే ఉద్యోగులకు సంబంధించి 317 జీవో తీసుకొచ్చి ఇబ్బందుల గురి చేశారని, ఉద్యోగులు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కూడా ఇవ్వలేని పరిస్థితులలో ఇవాళ్ళ రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగుతున్నాయని ఆరోపించారు. ఈ విద్యార్థుల గురించి, నిరుద్యోగుల గురించి మాట్లాడే నాథుడే కరవవుతున్నాడన్నారు. 19 సంవత్సరాలుగా ఉద్యోగ జీవితాన్ని కొనసాగించిన, అలాగే ఒక లెక్చరర్ గా పనిచేసిన ప్రసన్న హరి కృష్ణకి నిరుద్యోగ సమస్యలు, విద్యార్థుల సమస్యలు, ఉద్యోగుల సమస్యలు తెలిసిన వ్యక్తి, మేధావి యూనివర్సిటీలలో చదువుకున్న వ్యక్తి అయిన ప్రసన్నను గెలిపిస్తే చట్టసభల్లో వాళ్ళ తరఫున తమ వానిని వినిపించి వాళ్ళ గలాన్ని వినిపించి, వాళ్ళ సమస్యల పరిష్కారానికి ఆయన ముందుండి పోరాడుతారని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. డబ్బుల సంచులతో వస్తున్న బీజేపీ, కాంగ్రెస్ వ్యక్తులను గెలిపిస్తే వాళ్ల ఆస్తులు పెరుగుతాయి తప్ప సమస్యలు పరిష్కారం కావన్నారు. ప్రభుత్వ బడి మూత పడుతుందని, కార్పొరేట్ రాజ్యమేలుతుందన్నారు. జీవో.46, జీవో.29, జీవో.317 లతో నిరుద్యోగులను, ఉద్యోగులను రోడ్డున పడేశారన్నారు. ఓయూ విద్యార్థి నేత సుకేశ్, బంజారా శక్తి మూవ్మెంట్ రాష్ట్ర యువజన అధ్యక్షుడు దేవేందర్ జాదవ్, రవినాయక్, వినోద్ నాయక్ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గంగాధర్, ప్రవీణ్ రాజ్, నాగరాజు ప్రణీత్, రంజీత్ పాల్గొన్నారు.

# ప్రయోగ పరీక్ష కేంద్రాల తనిఖీ

**డిఐఈఓ రవి కుమార్**





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం

నిజామాబాద్ జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలల్లో మూడో స్పెల్ ప్రయోగ పరీక్షలు నిర్వహిస్తున్న ప్రయోగ పరీక్ష కేంద్రాలను ఆదివారం జిల్లా ఇంటర్ విద్య అధికారి రవికుమార్ తనిఖీ చేశారు. నిజామాబాద్ పట్టణంలో ప్రయోగ పరీక్షలు జరుగుతున్న రవి కాకతీయ జూనియర్ కళాశాల, సత్య ఒకేషనల్ జూనియర్ కళాశాల, ఎస్సార్ జూనియర్ కళాశాలలను ఇంటర్ విద్య అధికారి తనిఖీ చేశారు. జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు చిన్నయ్య, రజియుద్దిన్ అస్లామ్, కనకమహాలక్ష్మి, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు జిల్లాలో మరో 12 కేంద్రాలను తనిఖీ చేశారు. ప్రతి పరీక్ష కేంద్రంలో కెమెరాలు పనిచేస్తున్న విషయాన్ని స్వయంగా ఇంటర్ విద్య అధికారి, పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు పరిశీలించి సమీక్షించారు. ఈ సందర్భంగా డిఐఈఓ మాట్లాడుతూ ప్రతి పరీక్షా కేంద్రంలో కెమెరాలకు జియో ట్యాగింగ్ పరిశీలించామని, కెమెరాలు ఆగిపోకుండా ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ పని చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ లను ఆదేశించామన్నారు. ప్రతి పరీక్ష కేంద్రంలో నిబంధనల మేరకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించాలని జిల్లా ఇంటర్ విద్యా అధికారి ఆదేశించారు. లైవ్ కెమెరాల ద్వారా హైదరాబాద్ లో కమాండ్ కంట్రోల్ సెంటర్ లో కమిషనర్ పర్యవేక్షణ చేస్తున్నారన్నారు.

# చట్టబద్ధత కల్పించి వెంటనే వర్గీకరణ అమలు చేయాలి

**మాదిగ ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు మంద దేవేంద్ర ప్రసాద్**

**ఎస్సీ వర్గీకరణ విజయోత్సవంలో మాదిగ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



సుప్రీంకోర్టు విస్తృత ధర్మాసనం ఇచ్చిన చారిత్రాత్మక తీర్పును చట్టబద్ధత కల్పించి వెంటనే వర్గీకరణ అమలు చేయాలని మాదిగ ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు మంద దేవేంద్ర ప్రసాద్ అన్నారు. నిజామాబాద్ పట్టణంలోని దీపక్ గార్డెన్స్ లో జిల్లాస్థాయి మాదిగ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం మాదిగ ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిల్మల సురేష్ అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన మంద దేవేంద్ర ప్రసాద్ రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ ఆగస్టు ఒకటి 2024లో సుప్రీంకోర్టు విస్తృత ధర్మాసనం ఇచ్చిన చారిత్రాత్మక తీర్పును వెంటనే అమలు చేస్తానని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత రెడ్డి వెంటనే చట్టబద్ధత కల్పించి వర్గీకరణ అమలు చేయాలని ఏక సభ్య కమిషన్ ఇచ్చిన 9 శాతం రిజర్వేషన్లు జనాభా వాటా ప్రకారం 11 శాతానికి పెంచాలని కోరారు. ఏ బి సి గ్రూపులలో ఉన్న అసమానతలను సరిచేయాలని డిమాండ్ చేశారు. ఈ పోరాటంలో అలుపెరుగని పోరాటం చేసిన సామాజిక ఉద్యమకారుడు మాదిగ జాతి ముద్దుబిడ్డ, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మంద కృష్ణ మాదిగ పిలుపులో మాదిగ ఉద్యోగులమందరం భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు తెడ్డు గంగారం, నాంపల్లి, మహేష్, బాబా శ్రీనివాస్, శ్రీనివాస్, మారుతి, రమేష్, జిల్లా నలుమూలల నుంచి ఉద్యోగులు పాల్గొన్నారు.

# యాదగిరన్న సంతాప సభను విజయవంతం చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో సోమవారం జరిగే కామ్రేడ్ కర్నాటి యాదగిరన్న సంతాప సభకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సీపీఐ(ఎం-ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) జిల్లా నాయకులు కే.గంగాధర్ కోరారు. ఆదివారం ఎడపల్లి మండలం పోచారం గ్రామంలో ప్రెస్ మీట్లో వారు మాట్లాడుతూ....నేటి తరం కమ్యూనిస్టు విప్లవకారులకు కామ్రేడ్ యాదగిరన్న ఆదర్శ ప్రాయుడని కొనియాడారు.తన ప్రభుత్వ ఉద్యోగాన్ని తృణప్రాయంగా వదిలిపెట్టి, కష్టాలనే ఇష్టంగా జీవితాంతం విప్లవం కోసం పనిచేశారన్నారు.సీపీఐ (ఎం-ఎల్) ప్రజాపంథా పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా 33 సంవత్సరాలు, నిజామాబాద్ జిల్లా కార్యదర్శిగా నాలుగు దశాబ్దాలకు పైగా పని చేశారని నిజామాబాద్ జిల్లాలో నిజాంసాగర్ ఆయకట్టు పరిరక్షణకై, సింగూరు నుండి పైపులైన్లను వేసి హైదరాబాదుకు నీటిని తరలించినప్పుడు సింగూరు ప్రాజెక్టు నిజాంసాగర్ కు బ్యాలెన్సింగ్ ప్రాజెక్టు అని సింగూరు ఇందూరు హక్కు అని జరిగిన ఉద్యమానికి కీలక పాత్ర పోషించా రన్నారు. ఎన్ఎస్ఎఫ్ భూములను ప్లాంటేషన్ కార్మికులకు ఇవ్వాలని,అదేవిధంగా ఆర్మూర్ పసుపు రైతుల సమస్యల పరిష్కారంకై పోరాటాలను నడిపించారని చెప్పారు.ఆయన నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి దృఢంగా ప్రజాపంథా మార్గంలో అంకిత భావంతో పనిచేశారని,ఆయన అనారోగ్యంతో 2025 ఫిబ్రవరి 1వ తేదీన మరణించారని, రేపు (ఈనెల 17వ తేదీన) నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో రాష్ట్రస్థాయి సంతాప సభను నిర్వహించడం జరుగుతుందని దానికి పార్టీ శ్రేణులు, ప్రజా సంఘాల నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి బి. మల్లేష్, ఎడపల్లి నవీపేట్ ఉమ్మడి మండలాల ప్రధాన కార్యదర్శి (అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి) గుమ్మల గంగాధర్, సిపిఐ (ఎం-ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) రెంజల్ మండల కార్యదర్శి పుట్టి నాగన్న, ఎస్. కె. నసీర్, ఒడ్డన్న , సాయిలు,గంగాధర్, మధు, మారుతీ, పండరి,శంకర్, భూమయ్య, రాములు, బాలయ్య,చిన్నయ్య,పోశెట్టి,తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి తో మార్నింగ్ వాక్‌లో ప్రచారం నిర్వహించిన అర్బన్ ఎమ్మెల్యే

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ





భారతీయ జనతా పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి తో కలిసి నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఉమ్మడి కరీంనగర్ - నిజామాబాద్ - అదిలాబాద్ - మెదక్ నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ బిజెపి అభ్యర్థి సి. అంజిరెడ్డితో కలిసి నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో, పాత కలెక్టరేట్ మైదానంలో, ఐటీఐ కళాశాల మైదానాల్లో ఉదయం వాక్ చేస్తూ వారికీ మద్దతుగా మొదటి ప్రాధాన్యతగా ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రులకు, మేధావులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీసేందుకు ప్రతిభ పోటీల నిర్వహించడం అభినందనీయం

**తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్ మంథని రాజేందర్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం







పోటీ ప్రపంచంలో విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభా నైపుణ్యతలతో పాటు వారిలోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు ప్రతిభ పోటీలను పరీక్షలను నిర్వహించడం అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు మంథని రాజేందర్ రెడ్డి అన్నారు. భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలో కాకతీయ, శ్రీ భాష్యం, ఎస్సార్ విద్యాసంస్థలలో పదవ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు పదవ తరగతి ప్రతిభ పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ సీనియర్ న్యాయవాది, రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్ రాజేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పట్లనే కాకుండా విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసే ప్రయత్నంలో ప్రతిభ పరీక్షలు నిర్వహిస్తున్న యూఎస్ఎఫ్ఐ నిజామాబాద్ జిల్లా కమిటీకి అభినందనలు తెలిపారు. అదేవిధంగా రానున్న పదవ తరగతి బోర్డు పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉన్నత శిఖరాలకు చేరుకునే విధంగా కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు. అనంతరం పరీక్ష పత్రాలను విడుదల చేశారు. యు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పెద్ద సూరి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాకతీయ విద్యా సంస్థల డైరెక్టర్ చైర్మన్ సి. హెచ్. రజనీకాంత్, యూఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సిద్దాల నాగరాజు జిల్లా ఉపాధ్యక్షులు పోషమైన మహేష్, గణేష్, యూఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు వేణు, మారుతి, వైష్ణవి, దుర్గ, బాబురావు సాయి, విశాల్, కిరణ్, మహేష్, నవీన్, క్రిష్, మహేందర్, సంతోష్, నిశాంత్, కాకతీయ విద్యాసంస్థ బోధన సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతిభా పరీక్షను సన్నాహక పరీక్షగా భావించి వార్షిక పరీక్షలకు సన్నద్ధం కావాలి

**కాకతీయ విద్యా సంస్థల చైర్మన్ సి. హెచ్. రజనీకాంత్**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం

యూఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ప్రతిభ పరీక్షను సన్నాహక పరీక్షగా భావించి దానికి అనుగుణంగా వార్షిక పరీక్షలకు సన్నద్ధం కావాలని కాకతీయ విద్యా సంస్థల చైర్మన్ సి. హెచ్. రజినీకాంత్ పిలుపునిచ్చారు. భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కాకతీయ శ్రీ భాష్యం ఎస్సార్ విద్యాసంస్థల్లో జరుగుతున్న 10వ తరగతి విద్యార్థులకు ప్రతిభ పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కాకతీయ విద్యాసంస్థల చైర్మన్ రజనీకాంత్ మాట్లాడుతూ 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు అందరూ ఈ ప్రతిభ పరీక్షను బోర్డు పరీక్షలకు ఒక సన్నాహక పరీక్షగా భావించి శ్రద్ధతో ఈ పరీక్ష రాయాలని సూచించారు. అదేవిధంగా ఈ పరీక్షను నిర్వహిస్తున్న యూఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘ నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం యుఎస్ఎఫ్ఐ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి పెద్ది సూరి మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారానికై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూనే విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసే రకంగా ప్రతిభా పరీక్షలను నిర్వహిస్తూ విద్యార్థులను ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు అదేవిధంగా మహనీయుల త్యాగ జీవితాల స్ఫూర్తితో వారి ఆశయాల సాధనలో యుఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ముందుకు నడుస్తూ విద్యారంగ సమస్యల పట్ల విద్యార్థులను చైతన్య పరుస్తూ తమ సమాజాభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తుందని సందర్భంగా తెలియజేశారు. అంతేకాకుండా రానున్న పదవ తరగతి బోర్డు పరీక్షల్లో విద్యార్థులందరూ కూడా ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఈ సందర్భంగా తెలియజేశారు. అంతకుముందు ప్రముఖ న్యాయవాది రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్ మంథని రాజేందర్రెడ్డి చేతుల మీదుగా పరీక్ష ప్రశ్నపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సిద్దాల నాగరాజు జిల్లా ఉపాధ్యక్షుడు పోషమైన మహేష్, గణేష్, యూఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు వేణు, మారుతి, వైష్ణవి, దుర్గ, బాబురావు సాయి, విశాల్, కిరణ్, మహేష్, నవీన్, క్రిష్, మహేందర్, సంతోష్, నిశాంత్, కాకతీయ విద్యాసంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం, 17-02-2025


# ఎంపీ అరవింద్, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి స్థాయిని మరిచి మాట్లాడుతున్నారు

**బీసీ కుల గణన లో**
**ఎంపీ అరవింద్ పాత్ర ఏంటి...?**
**సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కుల గణన విజయవంతంగా జరిగింది**
**ఎమ్మెల్సీ కవిత అబద్ధాలు మాట్లాడి విలువ తగ్గించుకోవద్దు**
**పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యతగా ఓటు వేసి గెలిపించాలి**
**జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, నూడా చైర్మన్ కేశ వేణుతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ గత వారం రోజులుగా జీవన్ రెడ్డి, అరవింద్ వారి స్థాయిని మరిచి మాట్లాడుతున్నారని, కాంగ్రెస్ పార్టీ పని అయిపోయిందని, కాంగ్రెస్ పార్టీపై వ్యతిరేకత వచ్చిందని, అరవింద్ బీసీ కుల గణనపై మాట్లాడుతున్నాడని, కుల గణన విషయంలో బీజేపీ పాత్ర ముఖ్యంగా అరవింద్ అభిప్రాయం ఏంటి అని ఆయన ప్రశ్నించారు. జిల్లాకు అప్పుడప్పుడు వస్తూ ప్రభుత్వంపై మాట్లాడితే ఉరుకునేది లేదని, అలా చేస్తే మీ స్థాయి తక్కువ చేసుకున్నట్లు అవుతావని, రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కుల గణన విజయవంతంగా జరిగిందని, కులగణన చేయడం ద్వారా ఎవరి వాటా ఎంత అని తెలిస్తే తమ ఉనికికే ప్రమాదం అవుతుందన్నారు. ప్రతి ఒక్కరు తమ వాటా అడుగుతారని అరవింద్ భయపడుతున్నాడని బీసీ కుల గణన చెయ్యాలా వద్దాని బండి సంజయ్, అరవింద్ చెప్పాలని నిలదీశారు. అదేవిధంగా బీసీలో మైనారిటీలు ఎలా ఉంటారని బీజేపీ ప్రశ్నిస్తుందని, మరి మోదీ ప్రవేశ పెట్టిన ఈ డబ్ల్యూ ఎస్ కోటలో మైనారిటీలు లేరా అని ప్రశ్నించారు. భారాసా చేసిన పాపాలు కడగడానికే కాంగ్రెస్ ప్రభుత్వానికి సంవత్సర కాలం పట్టిందని, కవిత అబద్దాలు మాట్లాడుతూ విలువ తగ్గించుకోవద్దన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా నరేందర్ రెడ్డికి టికెట్ ఇవ్వడం జరిగిందని, రేపు బోర్గంలోని భూమారెడ్డి గార్డెన్ లో జూపల్లి కృష్ణ రావు ఆధ్వర్యంలో ఏమ్మెల్సీ సన్నాహక సమావేశం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ఎమ్మెల్సీ అభ్యర్థి లేడు అని అరవింద్ మాట్లాడుతున్నాడని ఇది అరవింద్ కు బుద్ధిలేని తనానికి నిదర్శనమన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి అని, జిల్లా పట్టభద్రులు నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యతగా ఓటు వేసి గెలిపించాలని, ఉపాధ్యాయ ఏమ్మెల్సీకి సంబంధించి ఉపాధ్యాయులకే వదిలేశామన్నారు. ప్రతి నియోజకవర్గంలో విస్తృతంగా ప్రచారం చేస్తున్నామని ఆయన అన్నారు. బీజేపీ అనేది ఒక జుటా బద్మాష్ పార్టీ అని, బీసీలుగా ఉన్న బీజేపీ నాయకులు బీసీ కులగణనను వ్యతిరేకిస్తున్నారని, అది వారి పిచ్చితనానికి నిదర్శనం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు నరాల రత్నాకర్, మాజీ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రామర్తి గోపి, జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు వేణు రాజ్, జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షుడు నరేందర్ గౌడ్, రాష్ట్ర ప్రచార కమిటీ మెంబెర్ జావీద్ అక్రం, కార్పొరేటర్ గడుగు రోహిత్, యూత్ కాంగ్రెస్ నగర మాజీ అధ్యక్షుడు ప్రీతం తదితరులు పాల్గొన్నారు.

# సీఐపై ఏసీపీకి ఫిర్యాదు చేసిన బాధితురాలు...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఏతప్పు లేకుండా అకారణంగా నన్ను బూతు మాటలు తిట్టి, చేతులతో,లాటితో కొట్టిన బోధన్ రూరల్ సి.ఐ విజయ్ బాబుపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని రెంజల్ మండలం ధూపల్లి గ్రామానికి చెందిన బోయి భాగ్య అనే మహిళ ఆదివారం బోధన్ ఏసీపీ శ్రీనివాస్ కు ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా భాగ్య మాట్లాడుతూ... ఈనెల 13వ తేదిన మధ్యాహ్నం సమయంలో ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రామంలోని లక్ష్మీ నరసింహస్వామి జాతరకు నా కుమారుడితో వెళ్లానన్నారు. దేవుని దర్శనం అనంతరం నా కుమారుడు నితిన్(8) కొరకు బెల్ట్ కొనడానికి నా పర్సు తీద్దామని చూడగా పర్సు లేదని, ఎక్కడో పడిపోయిందన్నారు. నాపర్సులో ఆధార్ కార్డు, రూ.300/-లు, ఇంటి తాళం ఉందని, నాకు బాధగా అనిపించి గుడి దగ్గరలో ఏడ్చుకుంటూ ఉండగా అక్కడ ఉన్న పోలీసు వారు నా వద్దకు వచ్చి ఏమి జరుగిందని నాతో మాట్లాడుతుండగా అంతలోనే బోధన్ సిఐ విజయ్ బాబు నావద్దకు వచ్చి నన్ను ఏ విషయం అడుగకుండా ఇక్కడ ఎందుకు గొడవ చేస్తున్నావంటూ క్వాటర్ తాగి వచ్చినావే, ఇక్కడికి ఎందుకు వచ్చినవే, ఇక్కడినుండి దొబ్బేయ్యి అంటూ ఒక మహిళనని చూడకుండా తిట్టి అవమానించాడన్నారు. నేను అతనితో నా పర్సు పోయింది సారు అని చెప్పినా వినకుండా సీఐ నా పిరుదులపైన, తొడలమీద లాటి తో గట్టిగా కొట్టారన్నారు. చేతులతో పట్టుకొని తోసివేసే ప్రయత్నం చేశారన్నారు. నాకుమారుడు గట్టిగా కేకలు వేస్తే నా కొడుకును బెదిరించాడన్నారు. ఈ సంఘటన న్యూస్ మరుసటి రోజున పలు తెలుగు పత్రికలలో ప్రచురితమైనవన్నారు. జాతరలో అందరు చూస్తుండగా ఒక మహిళనని చూడకుండా నన్ను ఇష్టం వచ్చినట్లు బూతు మాటలు తిట్టి, లాటితో నన్ను గట్టిగా కొట్టి, నాపై అనుచిత వాఖ్యలు చేసి మమ్మల్ని బెదిరించిన బోధన్ రూరల్ సి.ఐ విజయ్ బాబుపై చట్టపరంగా, శాఖపరంగా చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయాలని కోరుతూ ఏసీపీకి ఫిర్యాదు చేశానన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో పలువురు గ్రామస్తులు ఉన్నారు.

# అంగరంగ వైబోవంగా శ్రీవారి కళ్యాణం





టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ మండల మామిడి పల్లిగ్రామ శివారులో గుత్ప ఎక్స్ రోడు వద్దగల శ్రీ పద్మావతి గోదాసమేత శ్రీ అపురూప వెంకటరశ్వ స్వామి దేవాలయం, పుష్కర బ్రహ్మోత్సవాల సందర్భముగా, మంగళవారం, వేదపండితుల వేదమంత్రాలతో శ్రీ అపురూప వెంకటేశ్వరస్వామీ కళ్యాణం చూడముచ్చటగా, కనుల పండుగగా, వైబోవంగా ఘనంగా జరిగింది. ఉదయం 8 గంటలకు శాంతిపాఠం,వేదాది విన్నపములు, ద్వారతోరణ, ద్వాజకుంభఆరాధన, మూర్తికుంభ ఆరాధన, పంచసుక్త హెూమం, పూర్ణహుతి, మధ్యానం 2 :00 లకు భూసమేత శ్రీవారి కళ్యాణం కనుల పండుగగా జరిగింది. సాయంత్రం 5- 30 గంటలకు శ్రీ విష్ణు సహస్రనామస్తోత్ర పారాయణం, యాగశాలార్చనలు, పూర్ణహుతి,గరుడవాహనము, నివేదన, బలిహరణ, నీరాజనం, జరిపించారు. ముందుగా శ్రీవారికి ఆనవాయితీగా మామిడిపల్లి విడిసి, పట్టువస్త్రాలతో గ్రామస్తు లందరు కలిసి ఊరేగింపుగా దేవాలయ కళ్యాణ మండపానికి వచ్చి సమర్పించారు. కళ్యాణ మహెూత్సవంలో చుట్టుప్రక్కల గ్రామాలప్రజలలే కాక, మహారాష్ట్ర సరిహద్దుగ్రామాలప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమములో ఆలయకమిటి చైర్మెన్ అమృతలతరెడ్డి,కమిటీ సభ్యులు నెల్లుట్ల రమాదేవి, వి ప్రభాదేవి, నరేందర్ రెడ్డి, స్థానిక తాజా మాజీ సర్పంచ్ మల్లారెడ్డి, విడిసి సభ్యులు, వార్డు మెంబర్లు, యువతి యువకులు పాల్గొన్నారు. శ్రీవారి కల్యాణ అనంతరం సంగీత సిస్టర్ రాజ్యాలక్ష్మి సిస్టర్ చే, భక్తి సంగీత కచేరి నిర్వహించారు. శ్రీవారి ప్రసాదంగా అన్నప్రసాదం నిర్వహించారు.

# అనూష హత్యాయత్నాన్ని సూసైడ్ కేసుగా మార్చిన ధర్పల్లి పోలీసులు

**హత్యకు పాల్పడిన భర్త లక్ష్మీపూర్ వినోద్ కుమార్ ను రిమాండ్ కు పంపాలని ఐద్వా డిమాండ్**




టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

అనూష హత్యాయత్నాన్ని పోలీసులు ఆత్మహత్యగా మార్చాలని ఐద్వా జిల్లా కార్యదర్శి బెజ్జం సుజాత ఆరోపించారు. ఈ సందర్భంగా ఐద్వా సంఘం ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి వెళ్లి అనూషకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత మాట్లాడుతూ అనూష హత్యను ఆత్మహత్యగా పోలీసుల చిత్రీకరించడం సరికాదన్నారు. ఆ మహిళకు న్యాయం చేయాల్సింది పోయి పోలీసులు డెడ్ బాడీని వేల్పూర్ మండలం జానకంపేట గ్రామానికి తీసుకెళ్లకూడదని, చేతిరాతతో రాసి లెటర్ ఇవ్వమని, ఎస్పీ ఆఫీసుకు తీసుకెళ్ళి వారి కుటుంబాన్ని బెదిరించి ఇబ్బందులు పెట్టడం దారుణమని అన్నారు. అదేవిధంగా భర్త లక్ష్మీపూర్ వినోద్ కుమార్ ని పోలీసులు శిక్షించాలని డిమాండ్ చేశారు. తక్షణమే పోలీసులు అనూషకు న్యాయం చేయాలని లేకపోతే ఐద్వాగా ఆందోళన కార్యక్రమాలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థులు ప్రసన్న హరికృష్ణ, సాయన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయండి

**ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ఐక్యతే బీఎస్పీ లక్ష్యం**
**బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్**



టైమ్స్ ఆఫ్ వార్త- నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

రాష్ట్ర విధాన సభకు ఎంపిక చేసుకునే అభ్యర్థులు కీలక చట్టాలు చేయడంలో కీలక భూమిక ఉంటుందని, కాబట్టి నిష్పాతులైన వారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి బీఎస్పీ అభ్యర్థులను గెలిపించాలని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్ అన్నారు. ఆదివారం నిజామాబాద్ జిల్లా కేంద్రానికి వచ్చిన ఆయన ఓ ప్రైవేట్ హెూటల్ లో మీడియాతో మాట్లాడారు. బీఎస్పీ పార్టీ నుంచి పట్టభద్రుల ఎమ్మెల్సీకి పోటీ చేస్తున్న ప్రసన్న హరికృష్ణ, ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న సాయన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని పట్టభద్రులను, ఉపాధ్యాయులను కోరారు. ఆయా రాజకీయ పార్టీల నుంచి పోటీ చేస్తున్న వారు పక్కగా వ్యాపారాలను కాపాడుకోవడానికి పోటీ చేస్తున్నారని, విద్యార్థులకు కనీస ఫీజును తగ్గించలేని వారు ఇప్పుడు పోటీ చేయడం వెనక ఆంతర్యం ఏమిటో గుర్తించాలని తెలిపారు. అలాగే పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న ప్రసన్న హరికృష్ణ ప్రత్యేకంగా నిరుద్యోగ నిర్మూలన కోసం కృషి చేశారని ఎమ్మెల్సీ అయితే నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం ఎంతో కృషి చేస్తారని అన్నారు. నిజాయితీగా ఉపాధ్యాయ వృత్తికి న్యాయం చేస్తూ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. అలాగే ఓల్డ్ పెన్షన్ విధానం రావాలంటే సాయన్న ను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. మరోవైపు విద్యను పూర్తిగా ప్రైవేటుకరణ చేసే దిశలో రాజకీయ పార్టీల ఉన్నాయని తెలిపారు. ఇక కాంగ్రెస్ పార్టీ ఎస్సీ ఎస్టి బీసీ లను అది నుంచి అన్యాయం చేస్తుందని అన్నారు. మొదటి నుంచి ఎన్నో కమిషన్లు చేసిన వాటి నివేదికలను బయటకు తీయకుండా తొక్కి పెట్టిందని చెప్పారు. కాన్షిరాం ఆధ్వర్యంలో మండల్ కమిషన్ కోసం ఉద్యమించి బీసీలకు రాజకీయ, విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్లు తీసుకు వచ్చారని అన్నారు. కమండల్ కమిషన్ అంటూ బిజెపి మండల కమిషన్ కు వ్యతిరేకంగా పని చేసిందని అన్నారు. ఇలా కీలక రాజకీయ పార్టీల ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు రిజర్వేషన్లు లేకుండా కుట్ర చేస్తుందని అన్నారు. దేశంలో పేరు మోసిన విద్య సంస్థలలో అగ్రవర్ణ కులాల ఉద్యోగులే అత్యధిక సంఖ్యలో ఉన్నాయని ఇటీవల ఆర్ టీ ఐ ద్వారా ఈ విషయం వెలుగులోకి వచ్చిందని అన్నారు. కాన్షీరాం ఇచ్చిన నినాదం ఎవరు ఎంతో వారికి అంత వాటా ప్రకారమే ఇప్పుడు ఉద్యమాలు జరుగుతున్నాయని అన్నారు. అగ్ర కులలో పేదలు ఉన్నారని, వారికి రిజర్వేషన్లు ఇవ్వడాన్ని బిఎస్పి మద్దతు ఇస్తుందని అన్నారు. బీసీ బిడ్డలైన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి యాతకర సాయన్న లకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి గైని గంగాధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నిరెడి ఈశ్వర్, నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు పాండు, కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు హరిలాల్ నాయక్, నిజామాబాద్, కామారెడ్డి, నిర్మల్ జిల్లాలకు చెందిన బీఎస్పీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

**బాధిత కుటుంబాలకు రూ.20 లక్షల ఎక్స్గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం నిజామాబాద్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తా వద్ద కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. మెదక్ జిల్లా చేగుంట మండలం సమగ్ర శిక్ష ఉద్యోగులైన సీఆర్పీలు రమేష్ నాయక్, శ్రీనివాసులు ఆటో డీకొట్టి మరణించారని, కావున వారి ఆత్మకు శాంతి కలగాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం నిజామాబాద్ ఆధ్వర్యంలో కొవ్వొత్తిన ర్యాలీ నిర్వహించి వారికి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ శ్రీనివాస్, రమేష్ నాయక్ ల కుటుంబం నిరుపేద కుటుంబాలని, వారికి ప్రభుత్వం వెంటనే 20 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించి మానవీయ కోణంలో ఆలోచించి వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు రమేష్, ప్రభు, చిరంజీవి, అప్సర్, ఎబినేజర్, లక్ష్మణ్, గంగాధర్, భోజన్న, షఫీ, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# ఊట్ పల్లి లో దేవాలయ శిఖర ప్రతిష్ఠాపన

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ మండలం ఉట్పల్లి గ్రామంలోని శ్రీ హనుమాన్ దేవాలయం శిఖర ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించడానికి ఆలయ కమిటీ ఏర్పాట్లు చేశారు. ధ్వజారోహణ ప్రాణ ప్రతిష్టాపన మహెూత్సవము ఈనెల 18న మంగళవారం వెండి శిఖర ధ్వజస్తంభం ఊరేగింపు నిర్వహిస్తారు. అదే విధంగా 19వ తేదీన శిఖర ధ్వజారోహణ, ప్రాణ ప్రతిష్ట మంత్రపుష్ప తీర్థ ప్రసాద కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మధ్యాహ్నం మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ప్రతిష్టాపన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కమిటీ సభ్యులు కోరారు.




# కామ్రేడ్ యాదగిరన్న సంతాప సభను జయప్రదం చేయండి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ యాదగిరన్న సంతాప సభను జయప్రదం చేయాలని కోరుతూ పార్టీ నగర కమిటీ ఆధ్వర్యంలో ఎన్.ఆర్ భవన్, కోటగల్లిలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ నగర కార్యదర్శి ఎం. సుధాకర్ మాట్లాడుతూ ఆదర్శ కమ్యూనిస్టు, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు సుదీర్ఘకాలంగా జిల్లా కార్యదర్శిగా పనిచేసిన యాదగిరన్న సంతాప సభను పార్టీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 17న రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో నిర్వహిస్తున్నామన్నారు. ఈ సంతాప సభకు సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు కామ్రేడ్ కేజీ రామచందర్, ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య తదితరులు ముఖ్యవక్తులుగా హాజరవుతున్నారన్నారు. కామ్రేడ్ యాదగిరన్న సంతాప సభను జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులకు, విప్లవాభిమానులకు, ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో పార్టీ డివిజన్ సహాయ కార్యదర్శి సీ. హెచ్. సాయన్న, పి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి కర్క గణేష్, టియుసిఐ జిల్లా నాయకులు విటల్, కిరణ్, సీఎల్సి జిల్లా నాయకులు జలంధర్ పాల్గొన్నారు.

# నటి, నిర్మాత కృష్ణవేణి ఇకలేరు

సీనియర్ నటీమణి, నిర్మాత, స్టూడియో అధినేత మీర్జాపురం కృష్ణవేణి(101) ఇక లేరు. ఆదివారం తెల్లవారుజామున ఆమె తుదిశ్వాస విడిచారు. గత కొన్ని రోజులుగా ఆమె అనారోగ్యంతో ఆసుపత్రిలో ఉన్నారు. కృష్ణవేణి డిసెంబర్ 24, 1924 సంవత్సరంలో కృష్ణ జిల్లాలోని పంగిడిగూడంలో డా. ఎర్రంశెట్టి లక్ష్మణరావు, నాగరాజమ్మకు జన్మించారు. చిన్నప్పటి నుంచి ఆమెకు నటన అన్నా, నృత్యం అన్నా అభిమానం. లేత వయసులోనే నాటకాలలో నటించడం మొదలుపెట్టారు. ఆమె నటనను చూసిన దర్శకుడు సి. పుల్లయ్య కృష్ణవేణిని బాలనటిగా 'సతీ అనసూయ' అనే సినిమాతో 1936లో సినిమా రంగానికి పరిచయం చేశారు. ఆ తర్వాత బాల నటిగా కొనసాగుతూనే తెలుగు, తమిళ భాషా చిత్రాలలో నటించారు. కథానాయికగా నటిస్తున్న సమయంలోనే ఆమెకు మీర్జాపురం రాజా వారితో పరిచయం అయ్యింది. ఆ పరిచయం వివాహానికి దారితీసింది.

TIMES OF VARTHA (17-02-2025)MAD_times of varha main (13-2).qxd 2/17/2025 7:14 AM Page 6



# పెండింగ్ లో ఉన్న ఫీజు రియాంబర్స్మెంట్ నిధులను విడుదల చేయాలి

### లేనిపక్షంలో వేల మంది విద్యార్థులతో చలో హైదరాబాద్ కార్యక్రమం

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

గత మూడు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న సుమారు ఏడు వేల కోట్ల ఫీజు రియాంబర్స్మెంట్, స్కాలర్షిప్ నిధులను వెంటనే విడుదల చేయాలని పి.డి.ఎస్. యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆర్మూర్ పట్టణంలో డివిజన్ అధ్యక్షుడు ప్రిన్స్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ మాట్లాడుతూ పేద మధ్యతరగతి విద్యార్థులు ఫీజు రియాంబర్స్మెంట్ పై ఆధారపడి డిగ్రీ, పీజీ మరియు ఇంజనీరింగ్ ఫార్మసీ కోర్సులు చేస్తున్నారని, గత మూడు సంవత్సరాలుగా ఫీజు రియాంబర్స్మెంట్ నిధులు పెండింగ్ విడుదల చేయకపోవటం వలన విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు, కోర్సులు పూర్తయిన సర్టిఫికెట్స్ కాలేజీలలో ఉంటున్నాయని, పై చదువులు, ఉద్యోగ అవకాశాలను లక్షలాది మంది విద్యార్థులు కోల్పోతున్నారని, విద్యార్థుల తల్లిదండ్రులపై ఫీజుల భారం పడుతుందని, కొన్ని ప్రైవేట్ కార్పొరేట్ యాజమాన్యాలు ఫీజు రియాంబర్స్మెంట్ డబ్బులు కట్టాలని విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలకు వేల కోట్లు ఖర్చు చేస్తున్నారని, విద్యార్థులకు సంబంధించిన నిధులు విడుదల చేయకపోవటం సరైంది కాదని, వెంటనే ఫీజు రియాంబర్స్మెంట్ నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో వేల మంది విద్యార్థులతో చలో హైదరాబాద్ కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ డివిజన్ సహాయ కార్యదర్శి హుస్సేన్, నాయకులు రాహుల్, కళ్యాణ్, పవన్, సాయి, రహమాన్, నిశాంత్, అక్షయ్, రిషి తదితరులు పాలుగోన్నారు.



## ఓమ్ని ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం..

### ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కృష్ణా రావు..

**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**



కూకట్ పల్లి లో ఆదివారం, ఓమ్ని ఆసుపత్రి ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య అరోగ్య శిబిరం బాలాజీనగర్ కమ్యూనిటీ హాల్ లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు ప్రారంభించారు, ఇందులో భాగంగా సూపర్ స్పెషాలిటీ వైద్యులు ఆర్థోపెడిక్స్, జనరల్ మెడిసిన్, స్పైన్ సర్జన్,గైనకాలజీ , ప్రాదమిక పరిక్షలు చేశారు. ఈ కార్యక్రమములో నియోజక వర్గం కో – ఆర్డినేటర్ సతీష్ అరోరా, ఓమ్ని హాస్పిటల్ సిఓడి డాక్టర్ వారిస్ , జీఎం శ్రీనివాస్ , సుభాష్ గౌడ్, కాంచనాపల్లి నాగరాజు, ఆరోగ్య రెడ్డి, జస్వంత్ , అసిఫ్ ఖాన్ , కృష్ణ రెడ్డి, అశోక్, సావిత్రి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నందను కలిసిన బార్ న్యాయవాదులు

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**



తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూరేపల్లి నందను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం, మెమొంటో ను అందజేసిన నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్, చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ రాజ్ కుమార్ సుభేదార్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఉదయ కృష్ణ, మహమ్మద్ షాదుల్లా, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ ప్రమోద్,గంగోని శుభం, విష్వక్ సేన్, బాలాజీ, సీనియర్ న్యాయవాది ఆశ నారాయణ.. జస్టిస్ నంద తన కుటుంబ సభ్యులతో కలిసి షిర్డీ సాయి బాబా దర్శనానికి అజంతా ఎక్స్ ప్రెస్ రైల్లో లో వెళుతూ నిజామాబాద్ రైల్వేస్టేషన్ లో కొద్ది సేపు ఆగిన ఆమెను బార్ ప్రతినిధి బృందం కలిశారు. జస్టిస్ నంద తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ సభ్యురాలిగా, మధ్యవర్తిత్వం కౌన్సిల్ గా ఎనలేని న్యాయసేవలు అందించారని బార్ అధ్యక్షుడు జగన్ తెలిపారు. న్యాయసేవ అధికార సంస్థ నిజామాబాద్ జిల్లాకోర్టు ప్రాంగణంలో నిర్వహించిన సదస్సులలో పాల్గొన్న జ్ఞాపకాలను గుర్తు చేశారు. షిర్డీసాయి ఆధ్యాత్మిక యాత్ర పలప్రదం కావాలని బార్ ప్రతినిధి బృందం కోరింది.

## మహ్మద్ షబ్బీర్ అలీ పుట్టినరోజు సందర్భంగా పేదలకు దుప్పట్లు, స్వెటర్లు పంపిణీ



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కమిషన్ సలహాదారు మహ్మద్ షబ్బీర్ అలీ పుట్టినరోజును పురస్కరించుకొని కాంగ్రెస్ నాయకులు మల్యాల గోవర్ధన్ ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలోని అభయ హస్తం కాలనీలో కేక్ కట్ చేసుకుని జన్మదిన సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నిరుపేదలకు దుప్పట్లు, చిన్నపిల్లల కు స్వెటర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మల్యాల గోవర్ధన్ మాట్లాడుతూ ప్రజల కష్టాలలో వెన్నంటి ఉండి ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న షబ్బీర్ అలీ జన్మదిన వేడుకలను అభయహస్తం కాలనీలో నిర్వహించుకోవడం చాలా ఆనందంగా ఉంది అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కాలనీ అభివృద్ధికి కృషి చేస్తామని ఇచ్చిన హామీలో భాగంగా షబ్బీర్ అలీ ప్రత్యేక చొరవ చూపి అభయ హస్తం కాలోని అభివృద్ధి కోసం 10 లక్షల రూపాయలు మంజూరు చేశారన్నారు. ప్రజల కు తను ఇచ్చిన మాట అమలు చేయడం అంటే ప్రజలపై ఆయనకు ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం అని అన్నారు. ప్రజా ఆదరణ కలిగి ఉన్న షబ్బీర్ అలీ ఆయుర్ ఆరోగ్యాలతో, మరింత ఉన్నత పదవులను అవరోదించే విధంగా ఉండాలని ప్రజల తరఫున కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో అభయహస్తం కాలనీ నాయకులు భాస్కర్, తుకారం, రాములు, ఆకాష్, నసీమా, రాహుల్, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# సమాజంలో ఆడపిల్లలకు రక్షణ కరువైంది

### రక్షణ కల్పించాల్సిన పోలీసులు నిందితులను కాపాడుతున్నారు

### ఐద్వా నిజామాబాద్ జిల్లా కార్యదర్శి సుజాత

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**



నేటి సమాజంలో ఆడపిల్లలకు రక్షణ పూర్తిగా కరువైందని ఐద్వా జిల్లా కార్యదర్శి బెజ్జం సుజాత ధ్వజమెత్తారు. జిల్లా కమిటీ సభ్యురాలు వనజ ధర్పల్లి మండలంలో జరిగిన అనూష హత్య కేసులో పూర్తి సమాచారం స్వీకరించడం కోసం ధర్పల్లి మండలానికి వెళ్లిన సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత మాట్లాడుతూ మహిళలకు ఇంట్లో బయట రక్షణ లేకపోవడం కాకుండా పోలీసు వ్యవస్థ మహిళలకు రక్షణ కల్పించడం మానేసి నిందితులను కాపాడే ప్రయత్నం చేయడం వల్లనే హత్యలు అత్యాచారాలు దాడులు రోజురోజుకు పెరుగుతూ ఉన్నాయన్నారు. అనూష హత్య కేసులో నిందితుడైన వినోద్ కుమార్ రిమాండ్‌కు పంపకుండా నిందితుడిని కాపాడే విషయంలో ధర్పల్లి పోలీసులు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్టుగా అర్థమవుతుందన్నారు. డెడ్ బాడీని కూడా కేసు కాంప్రమైస్ చేసుకుంటేనే డెడ్ బాడీ ఇస్తామని సీఓఐ ఆఫీస్ కి తెలిసి కుటుంబ సభ్యుల్ని బెదిరింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. గ్రామస్తులు చెప్పిన వివరాల ప్రకారం చిన్న బాబు కడుపులో ఉన్నప్పుడు ఇద్దరి మధ్య మనస్పర్థలు వచ్చి కష్ట పడేవారు పిచ్చి విడిపోవడం, మళ్లీ నేను ఉండలేకపోతున్నాను నీతో కలిసి ఉంటాను అని అమ్మాయిని నమ్మించి మంచిగా ఉంటున్నట్టు నటించి దాదాపు 16 లక్షల రూపాయలు డ్వాక్రా గ్రూప్లో లోన్లు తీసుకొని అవి కాకుండా ఇంకో 10 లక్షల రూపాయలు ఇంటి పై అప్పుచేసి ఈ 15 రోజులుగా అమ్మాయి వడ్డీ డబ్బులు కట్టట్లేదు, ఇబ్బంది అవుతుందని గట్టిగా అడగడంతో ప్రాణాలు తీసిన వినోద్ కుమార్ ను రక్షించడం కోసం పోలీసులు తాపత్రయ పడుతున్నారన్నారు. మహిళలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులే నిందితులకు కొమ్ము కాస్తే ఇంకా రక్షణ కల్పించేది ఎవరని సందేహం వ్యక్తం చేశారు. అనూషకు, వాళ్లిద్దరు పిల్లలకు న్యాయం జరగకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలో కార్యక్రమాన్ని చేపడతామని ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత హెచ్చరించారు.

# ఆటో డ్రైవర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తి చేయాలి

### ఆటో యూనియన్ గౌరవాధ్యక్షులు ఉమా మహేష్

**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**



క్రాంతి ఆటో యూనియన్ ఐడిపిఎల్ అడ్డ ఆటో డ్రైవర్ల సమావేశం నేడు గాంధీనగర్ ఏఐటీయూసీ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆటో యూనియన్ గౌరవాధ్యక్షులు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ విచ్చేసి కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు 12000 ఇస్తామని అదేవిధంగా మీటర్ చార్జీలు పెంచుతామని అనేక వాగ్దానాలు చేసి నేడు వాటిని అమలు చేయడంలో విఫలమైందని వెంటనే ఆటో డ్రైవర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి అన్ని కార్మిక సంఘాల్లో ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు గతంలో సమ్మె నోటీసులు ఇస్తే రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆటో డ్రైవర్ల సమస్యలను నెరవేరుస్తామని చెప్పి నేటికీ రెండు నెలలు గడిచినప్పటికీ ఎటువంటి స్పందన లేకపోవడం సిగ్గుచేటు కరమని, రాష్ట్ర ఏఐటీయూసీ ఆటో డ్రైవర్ యూనియన్ ఇచ్చిన పిలుపుమేరకు రానున్న రోజుల్లో కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో కూడా అన్ని ఆటో కార్మిక సంఘాలను కూడగట్టుకుని పెద్ద ఎత్తున ఆందోళనను నిర్వహిస్తామని, కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం రెండు బూర్జువా పార్టీలే కాబట్టి అవి రెండు కూడా వ్యాపారవర్గ దృష్టితోటే పరిపాలన సాగిస్తాయని కార్మిక వర్గ దృక్పథంతో పనిచేయవని కార్మిక వర్గ దృష్టితోటి పనిచేసే ఏకైక పార్టీలు కమ్యూనిస్టు పార్టీలేనని కాబట్టి కార్మిక వర్గ లోకమంతా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో ఉంటే కార్మికులే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి కార్మికుల సమస్యలను పరిష్కరించుకోవచ్చని ఈ విషయాన్ని కార్మిక నాయకులందరూ ప్రజలకు తెలియజేసేలా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్షుడు హరినాథ్, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు కుమార్, ఆటో యూనియన్ నాయకులు విజయ్,చందు, పూర్ణ, యాదన్న, నగేష్, తోపాటు సుమారు 40 మంది ఆటో యూనియన్ కార్మికులు పాల్గొన్నారు.

## కూకట్ పల్లి టియూడబ్ల్యూజె 143 నూతన కమిటీ రద్దు : అల్లం నారాయణ

**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**



టియూడబ్ల్యూజె(143) రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణని కలిసి కూకట్ పల్లి లో కొంతమంది వారి స్వార్థపూరితంగా వారి సొంత స్వలాబాలకొరకొరకు కూకట్ పల్లి కి ఏకగ్రీవంగా అందరి సంక్షేమంలో ప్రెసిడెంట్ ని ఎన్నుకున్నారని అబద్ధపు ప్రచారంతో మిమ్మల్ని కలిసి పదవి చేపట్టిన వారెవ్వరూ కూకట్ పల్లి ఏ ఒక్క సభ్యులని సంప్రదించకుండ, ఎలాంటి సమాచారం ఇవ్వకుండా మిమ్మల్ని కలవడం మాకు ఆశ్చర్యంతో పాటు బాధని కలిగిస్తుందని తెలియచేస్తూ.. వెంటనే పూర్తిగా విచారణ జరిపి సబ్యులకు న్యాయం జరిగేలా చూస్తూ.. మొన్నటి నియామక పత్రం రద్దుచేసి అందరి సమక్షంలో ఎన్నికలు జరపాలని కూకట్పల్లి అధ్యక్షుడు చేగురి మహేందర్ తెలిపారు. అనంతరం అల్లం నారాయన సానుకూలంగా స్పందిస్తూ.. నియామకపత్రాన్ని రద్దుచేస్తు.. నేనె స్వయంగా వచ్చి ఒక వారం రోజుల్లో.. అందరి సమక్షంలోనే ఎన్నికలు జరిపి అధ్యక్షున్ని నియమిస్తామని మాట ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో.. ఆనందరావు, నగేష్, బొమ్మ గోపి, చంద్రకాంత్, షబ్బీర్, నాగమణి, అంజిబాబు, ఉపేందర్, చంద్రకాంత్ రెడ్డి, నాగరాజు, రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన చిన్నారుల కూచిపూడి నృత్య ప్రదర్శన..

### బహుమతులు అందజేసిన జనసేన నాయకుడు ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్

**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**

కూకట్ పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ వివేకానంద నగర్ లో కెళ్ళ వెంకట్రావు ఆధ్వర్యంలో నిర్వహించబడిన కూచిపూడి నృత్య ప్రదర్శన కార్యక్రమమునకు ముఖ్యఅతిథి గా కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ విచ్చేసి నృత్య ప్రదర్శన తిలకించి చిన్నారులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతిని ప్రతిబింబించే ఇటువంటి కూచిపూడి నృత్య ప్రదర్శనలు నేటి సమాజంలో ఎంతో అవసరం అని, ఈ కూచిపూడి నృత్య ప్రదర్శనకు శిక్షణ ఇచ్చే గురువులకు నృత్య ప్రదర్శన చేసిన చిన్నారులను , చిన్నారులను ప్రోత్సహిస్తున్న వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి జనసేన నాయకులు కొల్లా శంకర్, అడపాల షణ్ముఖ ,పవన్ నాయుడు ,పోలబోయిన శ్రీనివాస్ , బిజెపి నాయకుడు రాము, తదితరులు పాల్గొన్నారు.



TIMES OF VARTHA (17-02-2025)MAD_times of varha main (13-2).qxd 2/17/2025 7:14 AM Page 7



# ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం నిలిపివేయాలని ఆందోళన

తిరుమలగిరి/టైమ్స్ ఆఫ్ వార్త

తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో వలిగొండ తొర్రూర్ రోడ్డుపై నిర్మించనున్న ఫ్లైఓవర్ బ్రిడ్జిని వెంటనే ఆపివేయాలని కోరుతూ ఆదివారం నాడు మున్సిపల్ కేంద్రంలో పలువురు వ్యాపారులు ప్రజలు మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్ కుమార్, సిపిఎం నాయకులు కడెం లింగయ్య, బిఆర్ఎస్వి నాయకులు కందుకూరి ప్రవీణ్, కిరాణం అసోసియేషన్ అధ్యక్షులు భాస్కర్ ,మాజీ కౌన్సిలర్ బత్తుల శీను, ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించి నిర్మాణ పనులను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాపార వాణిజ్యపరంగా ఎంతో అభివృద్ధి చెందుతున్న తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో వలిగొండ తొర్రూర్ జాతీయ రహదారిపై ఫ్లై ఓవర్ నిర్మాణమూలంగా వ్యాపారాలు కుంటుపడి నిరుపేద ప్రజలు ఇబ్బందులకు గురవుతారని వారు అన్నారు. వ్యాపారులు, చిరు వ్యాపారులు తమ వ్యాపారం కోసం వడ్డీ వ్యాపారుల వద్ద అప్పుగా తీసుకువచ్చిన పెట్టుబడి వెళ్లక నష్టపోయి ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉందని అన్నారు. దీని మూలంగా అభివృద్ధి కుంటుపడే అవకాశం ఉందని వారన్నారు. ఇప్పటికైనా ఫ్లైఓవర్ నిర్మాణాన్ని నిలిపివేయకపోతే తమ ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఫ్లైఓవర్ నిర్మాణం కంటే బైపాస్ నిర్మాణం చేస్తే తిరుమలగిరి అభివృద్ధికి ఎలాంటి ఆటంకం జరగదని వారన్నారు. నిర్మాణం అడ్డుకోవడం కోసం తమ ప్రాణాలనైనా అర్పిస్తామని వారు అన్నారు. ఉమ్మడి జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి తోపాటు స్థానిక శాసనసభ్యులు మందుల సామేల్ చొరవ తీసుకొని ఫ్లైఓవర్ నిర్మాణాన్ని నిలిపి వేయుటకు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఫ్లైఓవర్ నిర్మాణ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు అనగందుల మల్లేష్, రాజేశ్వర్, జలగం రామచంద్ర గౌడ్ ,అయిత శ్రీనివాస్, దేవేందర్, దునుకుల నరసింహ స్వామి, నరేష్, రేణుక ,సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి గ్రామస్థుల చేయూత

## రూ.20వేలు ఆర్థిక సహాయం అందజేత

వర్దన్నపేట,16ఫిబ్రవరి,టైమ్స్ ఆఫ్ వార్త:



బాధిత కుటుంబానికి గ్రామస్థులు అండగా నిలిచి చేయూతనందించారు. వర్దన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామానికి చెందిన లెల్లెల యాకనాదం ఇటీవల మరణించిన విషయం తెలిసిందే. ఆదివారం ఆయన స్వగృహంలో నిర్వహించిన దశదిన ఖర్మ కార్యక్రమంలో గ్రామ పుర ప్రముఖులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.20వేల నగదును బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పుర ప్రముఖులు మోడెం కుమారస్వామి, పిట్టల భాస్కర్, నాంపల్లి యాకయ్య, పెంచికల కుమారస్వామి, గుంటి కుమారస్వామి, సుంకరి స్వామి, పిట్టల కుమారస్వామి, కొండ ఉప్పలయ్య, పొలబోయిన సదానందం, ఆభర్ల బాలకుమార్, పుట్ట రఘు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కనిపించని సమాచార హక్కు చట్టం బోర్డులు








టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

సామాన్యునికి వజ్రాయుధం లాంటి సమాచార హక్కు చట్టం బోర్డులు కొన్ని కార్యాలయాలలో కనిపించడం లేదు. సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం సామాన్యులు చట్టానికి లోబడి ఏ సమాచారాన్ని అయినా పొందే అవకాశం కల్పించింది. ఈ చట్టంలో భాగంగా అన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్యాలయాలలో సమాచార హక్కు చట్టం వివరాలు తెలిపే బోర్డులు ఏర్పాటు చేయాల్సి ఉంది. ఈ బోర్డులలో పౌర సమాచార అధికారి పేరు, ఫోన్ నెంబర్, అప్పిలేట్ అధికారి పేరు, ఫోన్ నెంబర్ రాసి ఉండాలని చట్టం చెబుతుంది. కానీ బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఈ నిబంధనలను అధికారులు ఉల్లంఘిస్తున్నారు. ఒకటి, రెండు శాఖలు మినహా అన్ని శాఖలలో సమాచార హక్కు చట్టం బోర్డులు కనిపించడం లేదు. బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్, సీఐ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం బోర్డులు ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. సమాచార హక్కు చట్టం బోర్డులు ఏర్పాటు చేయని శాఖలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# షెడ్యూల్ వచ్చేసింది

పది జట్లు, రెండు గ్రూప్‌లు : ఐపీఎల్ 2025 టైటిల్ వేటలో పది జట్లు నిలిచాయి. పది జట్లను సీడింగ్ ప్రకారం రెండు గ్రూపులుగా విభజించారు. గ్రూప్-ఏలో కోల్‌కత నైట్‌రైడర్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూర్, రాజస్థాన్ రాయల్స్, చెన్నై సూపర్‌కింగ్స్, పంజాబ్ కింగ్స్ ఉండగా.. గ్రూప్-బిలో సన్‌రైజర్స్ హైదరాబాద్, ఢిల్లీ క్యాపిటల్స్, గుజరాత్ టైటాన్స్, ముంబయి ఇండియన్స్, లక్నో సూపర్ జెయింట్స్ నిలిచాయి. ప్రతి జట్టు సొంత గ్రూప్‌లోని ఇతర నాలుగు జట్లతో, ఆవల గ్రూప్‌లోని సమాన సీడింగ్ కలిగిన జట్టుతో రెండేసి మ్యాచులు ఆడనుంది. దీనికి తోడు ఆవల గ్రూప్‌లోని ఇతర నాలుగు జట్లతో ఒక్కోసారి తలపడనుంది. అంతిమంగా, ప్రతి జట్టు లీగ్ దశలో 14 మ్యాచులు ఆడుతుంది. లీగ్ దశ సహా ప్లే ఆఫ్స్‌తో కలిసి 74 మ్యాచులు షెడ్యూల్ చేశారు. ఓవరాల్‌గా పాయింట్ల పట్టికలో టాప్-4లో నిలిచిన జట్లు ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధిస్తాయి.

హైదరాబాద్‌లో ప్లే ఆఫ్స్ : ఐపీఎల్‌లో ఈ సీజన్‌లో హైదరాబాద్ ఏడు లీగ్ దశ మ్యాచులు సహా రెండు కీలక ప్లే ఆఫ్స్ మ్యాచులకు ఆతిథ్యం ఇవ్వనుంది. మార్చి 22న కోల్‌కతలో ఆరంభ మ్యాచ్ ఉండగా.. తర్వాతి రోజు లీగ్‌లో రెండో మ్యాచ్ హైదరాబాద్‌లో జరుగనుంది. రాజస్థాన్ రాయల్స్‌తో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఉప్పల్ స్టేడియంలో తలపడనుంది. సొంత మైదానంలో రాజస్థాన్ రాయల్స్ సహా లక్నో సూపర్‌జెయింట్స్ (మార్చి 27), గుజరాత్ జెయింట్స్ (ఏప్రిల్ 6), పంజాబ్ కింగ్స్ (ఏప్రిల్ 12), ముంబయి ఇండియన్స్ (ఏప్రిల్ 23), ఢిల్లీ క్యాపిటల్స్ (మే 5), కోల్‌కత నైట్‌రైడర్స్ (మే 10)తో సన్‌రైజర్స్ తలపడనుంది. చెన్నై సూపర్‌కింగ్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూర్ మరో గ్రూప్‌లో ఉండగా ఈసారి గ్రూప్ దశలో ఆ జట్లతో ఒక్కసారి మాత్రమే ఆడనుండగా.. ఆ రెండు మ్యాచులను సైతం బెంగళూర్, చెన్నైలో షెడ్యూల్ చేశారు.

# ప్రజల కష్టాలు తీర్చాం

(మొదటి పేజీ తరువాయి)..

చేశారు. తెచ్చిన అప్పులను దేనికోసం ఖర్చుపెట్టారనేదే అత్యంత కీలకమైన విషయమని అన్నారు. కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం పదేళ్లలో తెచ్చిన 125 లక్షల కోట్ల అప్పుతో ఏం చేశారో చెప్పే పరిస్థితి లేదని, కానీ తెలంగాణ ప్రభుత్వం తెచ్చిన అప్పుతో దశాబ్దాలపాటు ఈ నేలను పట్టి పీడించిన తాగు, సాగునీటి కష్టాలను శాశ్వతంగా నిర్మూలించే ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను నిర్మించామని తెలిపారు.

కేంద్ర లాగా అప్పులతో కార్పొరేట్ శక్తుల లోన్లు మాఫీ చేయలేదు

బిఆర్ఎస్ హయాంలో.. ఎఫ్.ఆర్.బి.ఎం పరిమితికి లోబడి చేసిన అప్పును తప్పుగా చూపించే ప్రయత్నాన్ని కెటిఆర్ తీవ్రంగా ఖండించారు. కేంద్ర ప్రభుత్వం లాగా తెచ్చిన అప్పులతో కార్పొరేట్ శక్తుల లక్షల కోట్ల లోన్లు మాఫీ చేయలేదనే విషయాన్ని కేంద్ర మంత్రి గుర్తుపెట్టుకోవాలని కోరారు. పంటల దిగుబడిలో పంజాబ్‌నే తలదన్నే స్థాయికి తెలంగాణ ఎదిగిందంటే దానికి ప్రధాన కారణం.. తెచ్చిన అప్పులతో సంపద సృష్టించే బృహత్తర కార్యక్రమాలు చేపట్టడమేనని కుండబద్దలు కొట్టారు. అటు కేంద్ర బడ్జెట్‌లో, ఇటు రైల్వే కేటాయింపుల్లో బిజెపి సవతి ప్రేమ కనబరుస్తోందని మండిపడ్డారు. అధికారంలోకి రాగానే తెలంగాణలోని ఏడు మండలాలను, లోయర్ సీలేరు విద్యుత్ ప్రాజెక్టును లాక్కొని కొత్తగా ఏర్పడిన రాష్ట్రం గొంతుకోసిన విషయాన్ని పదేళ్లు గడిచినా తెలంగాణ ప్రజలు మరిచిపోలేదని పేర్కొన్నారు. కేంద్రం ఇచ్చే బహుమానం ఈ అవమానాలేనా? : బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో.. కేంద్ర ప్రభుత్వ ఖజానా నింపే స్థాయికి తెలంగాణను తీర్చిదిద్దినందుకు తెలంగాణకు మీరిచ్చే బహుమానం ఈ అవమానాలేనా అని కెటిఆర్ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రశ్నించారు. కేంద్ర బడ్జెట్‌లో పసుపు బోర్డుకు ఒక్క పైసా కూడా కేటాయించకుండా, కేవలం మాటలకే పరిమితం కా వడం అత్యంత దారుణమని మండిపడ్డారు. 2014లో బి జెపి అధికారంలోకి వచ్చిన వెంటనే రద్దు చేసిన ఐటిఐఆ ర్ ప్రాజెక్టును పునరుద్ధరించాలని పదులసార్లు మొరపెట్టుకున్నా కేంద్రం వినిపించుకోలేదని పేర్కొన్నారు.

గత ప్రభుత్వ అప్పులపై బురదజల్లి తప్పించుకోలేరు : బిఆర్ఎస్ ప్రభుత్వం సొంత ఖర్చులతో చేపట్టిన మిషన్ భగీరథ ద్వారా వందశాతం ఇళ్లకు మంచినీళ్లిచ్చే తెలంగాణను తీర్చిదిద్దితే, దాన్ని కూడా జల్ జీవన్ మిషన్ కిం ద 38 లక్షల నల్లా కనెక్షన్లు ఇచ్చామని కేంద్రం ఖాతాలో వేసుకోవడం విడ్డూరంగా ఉందని కెటిఆర్ అన్నారు. ఆదిలాబాద్ జిల్లాలో మూతపడ్డ సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాను తెరిపించి యువతకు ఉ పాధి కల్పించాలని పదేపదే విజ్ఞప్తి చేసినా కేంద్రం వినిపిం చుకోకపోవడం ఆ ప్రాంత ప్రజల పట్ల బిజెపికి ఉన్న నిర్లక్ష్య వైఖరికి నిదర్శనంగా నిలుస్తోందని వ్యాఖ్యానించారు.

# బయటకు రండి

(మొదటి పేజీ తరువాయి)..



వ్యక్తం చేశారు. రాజకీయ నిర్ణయాలపై నాయకులకు అధికా రులు విశ్లేషణ చేసి చెప్పాలని అభిప్రాయ పడ్డారు. గతంలో ఐఏఎస్ అధికారులు నిత్యం ప్రజల్లో ఉండేవారనీ, రాజకీయ నాయకుల కంటే ప్రజలు అధికారులనే ఎక్కువగా గుర్తుంచుకునేవారని చెప్పారు. కానీ ఇప్పుడు కలెక్టర్లు ఏసీ రూముల్లోంచే బయటకు వెళ్లడం లేదనీ, వారి ఆలోచనలు, విధానాల్లో మార్పు రావాలని కోరారు. నిబద్ధత కలిగిన అధికారులకు తప్పకుండా గుర్తింపు ఉంటుందనీ, పేదలకు సాయం చేయాలనే ఆలోచన అధికారులకు ఉండాలని చెప్పారు. ఆ దిశగా రాష్ట్రంలోని అధికారులు పాలనపై దృష్టి సారించాలని కోరారు. కార్యక్రమానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధ్యక్షత వహించారు. ఆర్థిక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, పుస్తక రచయిత ఎమ్ గోపాలకృష్ణనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికులు కన్ఫ్యూజన్


(మొదటి పేజీ తరువాయి)..



తొక్కిసలాటకు దారి తీసింది. అదనంగా ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లే రైళ్లు నాలుగు ఉన్నాయి. వాటిలో మూడు ఆలస్యమయ్యాయి. దానితో అనూహ్యంగా ప్రయాణికులు కిక్కిరిసిపోయారు’ అని పోలీస్ అధికారి ఒకరు వివరించారు. మరి రెండు రైళ్లు స్వతంత్ర సేనాని ఎక్స్‌ప్రెస్, భువనేశ్వర్ రాజధాని ఎక్స్‌ప్రెస్ అప్పటికే ఆలస్యమయ్యాయి. దీనితో ప్లాట్‌ఫారాలు 13, 14, 15 దిక్కుతోచని ప్రయాణికులతో కిక్కిరిసిపోయి ఉన్నాయి. అప్పుడే ప్రయాగ్‌రాజ్‌కు ప్రత్యేక రైలు ప్లాట్‌ఫారమ్ 16 నుంచి బయలుదేరుతుందనే ప్రకటన వచ్చింది. ‘ప్రయాగ్‌రాజ్‌కు ఒక రైలు (ప్రయాగ్‌రాజ్ ఎక్స్‌ప్రెస్) అప్పటికే ప్లాట్‌ఫారమ్ 14పై ఉన్నది. ప్రత్యేక రైలు గురించిన ప్రకటన వచ్చినప్పుడు చాలా మంది ప్రయాణికులు అది తమ రైలు అని భావించి, ప్లాట్‌ఫారమ్ 16 వైపు హుటాహుటిన బయలుదేరి వెళ్లారు’ అని ప్రత్యక్ష సాక్షి ఒకరు చెప్పారు. ప్లాట్‌ఫారమ్ 16కు వెళ్లేందుకు ఏకైక మార్గం 25 అడుగుల వెడల్పు గల ఫుట్ ఓవర్‌బ్రిడ్జికి దారి తీసే 42 మెట్ల మార్గం. వేలాది మంది ముందుకు చొచ్చుకుపోతుండడంతో మెట్లమార్గం ప్రమాదకరంగా జనంతో కిక్కిరిసిపోయింది. మెట్లు ఎక్కుతున్నవారికి దిగేయత్నం చేస్తున్నవారు అడ్డువచ్చారు. దీనితో అక్కడ ప్రధాన అవరోధం ఏర్పడింది. ‘జన సమూహం బలం దుర్భరం. జనం చిక్కుకుపోయారు, కదలలేకపోయారు, కొందరు నిలదొక్కుకోలేక కింద పడ్డారు. వారు ఇతరులను తమతో లాక్కున్నారు’ అని ప్రత్యక్ష సాక్షి జ్ఞానేందర్ సింగ్ చెప్పారు. భీతాహ స్థితి నెలకొంది. జనం కేకలు మిన్నంటాయి. ‘అరే రుక్ జావ్, లోగ్ మర్ రహే హైఁ’ అని ఒకరు అరిచారు. కాని అతని గొంతు తొక్కిసలాటలో ఇతరులకు వినిపించలేదు. వెనుక నుంచి తోపుడు ఎక్కువ అవుతుండడంతో అనేక మంది, ముఖ్యంగా మహిళలు, వృద్ధ ప్రయాణికులు కింద పడిపోయి, ఇతరుల కాళ్ల కింద నలిగిపోయారు. ‘నేను కదలలేకపోయాను. జనం నాపై పడిపోతున్నారు’ అని వణుకుతున్న స్వరంతో ఒకరు చెప్పారు. రక్షణ, సహాయ కార్యక్రమాల్లో పాల్గొన్న ఒక రైల్వే కార్మికుడు అక్కడి దృశ్యాన్ని తాను చూసిన అత్యంత దారుణ విపత్తుల్లో ఒకటిగా అభివర్ణించారు. ‘జనానికి తమ వస్తువులు చేతికి తీసుకునే వ్యవధి లేకపోయింది. వారు తమ ప్రాణాలు కాపాడుకోవడానికి పరుగు తీశారు. జత లేని పాదరక్షలు దొరికాయి. విరిగిన గాజులు నేలపై చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. ఒక పిల్లవాడి బ్యాగు దొరికింది’ అని ఆ కార్మికుడు తెలిపారు. పరిమితికి మించిన ప్రయాణికులు ఈ దుర్ఘటనకు ప్రధాన కారణం అని రైల్వే అధికారులు ఒప్పుకున్నారు. గంటకు 1500 వంతున జనరల్ టిక్కెట్లు విక్రయిస్తుండడంతో ప్రయాణికుల రద్దీని నియంత్రించడం దాదాపు అసాధ్యంగా మారింది. అధికారులు ఆ తరువాత భద్రతను కట్టుదిట్టం చేసి, ఎక్కడ తప్పు జరిగిందో నిర్ధారించేందుకు, అటువంటి ఘటనలు నివారించేందుకు దర్యాప్తును ప్రారంభించారు. ఆదివారం ఉదయానికి స్టేషన్‌లో తిరిగి మామూలుగా కార్యకలాపాలు సాగాయి. కానీ శనివారం రాత్రి ఘటన మచ్చలు

# వేముల వారి వివాహ వేడుకలో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి



వేముల వారి వివాహ వేడుకలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర రావు, కూకట్ పల్లి అశోక్ గార్డెన్స్ లో జరిగిన వేముల కేశవులు సాగర్, భాగ్యమ్మ దంపతుల కుమారుడు అశోక్ సాగర్, కోడలు రితిక, వివాహ వేడుకలో వారి ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని, నూతన వధూవరులకు శుభాభినందనలు తెలియజేసి కలకాలం సంతోషంగా, ఆనందంగా ఉండాలని ఆశీర్వదించారు.

# అడవికి నిప్పు.. పర్యావరణానికి ముప్పు..

టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి



నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్, ఠాణాకలాన్ గ్రామాల మధ్య రహదారి పక్కన అటవీ ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో సుమారు కిలోమీటర్ల మేర అడవి అగ్నికి ఆహుతి అయ్యింది. అడవుల్లో నిప్పు పెట్టడం వల్ల ఎదుగుతున్న చెట్లు కాలి పోవడమే కాకుండా వన్య ప్రాణులు తమ ఆవాసాలను కోల్పోతాయని అటవీశాఖ అధికారులు పేర్కొంటున్నా అడవుల్లో నిప్పు పెట్టడం మాత్రం మానడంలేదు. వంట చెరుకు కోసం,పశువుల కాపర్లు, తునికాకు సేకరించే వారు తమ స్వప్రయోజనాల కోసం అడవులకు నిప్పు పెడుతున్నట్లు తెలుస్తుంది. ఆకురాలు కాలంలో చెట్ల ఆకులన్ని రాలిపోయి ఎండిపోతాయి. దీంతో ఒక్కచోట నిప్పు పెడితే అడవంతా వ్యాప్తిచెంది చెట్లన్నీ దగ్ధం అవుతాయి. దీంతో ఆ అడవిలో ఉండే వన్యప్రాణులు తమ అవాసాలను కోల్పోవడమే కాకుండా అక్కడ జీవించలేని పరిస్తితి నెలకొంటుంది. అంతేకాకుండా కాలిపోయి కూలిపోయే చెట్లను నరికి వంట చెరుకుగా ఉపయోగించుకోవచ్చని నెపంతో పచ్చని అడవికి నిప్పు పెట్టి వాతావరణ కాలుష్యంను సృష్టిస్తున్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999